R.N.I.NO : APTEL16159

# జనసూర్య శ్రీ

janasurya. com

సంపుటి : 2 సంచిక : 137 అనంతపురము సంపాదకులు : ఓగేటి భాస్కర సోమవారం 4 సెప్టెంబర్ 2023 పేజీలు -10 వెల : 5

# ముందస్తుకు ఏపీ సిద్ధమేనా?





- జమిలితో ఎవరికి ప్లస్ ఎవరికి మైనస్?
- ఏపీలో ముందస్తు ఎన్నికలు
- ఢిల్లీ సంకేతాలు – పొత్తులపై ఎఫెక్ట్..!?
- పార్లమెంట్ సమావేశాల్లో నిర్ణయం

కేంద్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఢిల్లీ పరిణామాలతో అమరావతిలో లెక్కలు మారుతున్నాయి. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల సమయంలో తీసుకొనే నిర్ణయాలు ఏపీ రాజకీయలపైన ప్రభావం చూపటం ఖాయంగా కనిపిస్తోంది. తాజాగా అందుతున్న సంకేతాలతో డిసెంబర్ – జనవరిలోనే లోక్ సభకు ఎన్నికలు జరుగే అవకాశం ఉంది. అదే జరిగితే ఏపీ ఎన్నికలు అప్పుడే జరగున్నాయి. అదే జరిగితే పొత్తులు – ఎత్తులు కొత్త టర్న్ తీసుకోనున్నాయి.

-3లో

## చంద్రబాబు జిల్లాల పర్యటన


# షెడ్యూల్ ఖరారు



- బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ప్రకటించిన చంద్రబాబు
- ఈ నెల 5 నుంచి చంద్రబాబు జిల్లాల పర్యటన
- రాయదుర్గం నుంచి పర్యటన ప్రారంభం

**అమరావతి**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 'బాబు ష్యూరిటీ– భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమం లో భాగంగా ఈ నెల 5వ తేదీ నుంచి జిల్లాల పర్యటనకు వెళుతున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 5వ తేదీ అనంతపురం జిల్లా రాయదుర్గం నుంచి పర్యటన ప్రారంభం అవుతుంది. 5, 6, 7 తేదీల్లో అనంతపురం జిల్లాలోని రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్ నియోజకవర్గాల్లో వివిధ వర్గాల ప్రజలతో చర్చా కార్యక్రమాలు, సమావేశాలు, రోడ్ షోలు, సభల్లో పాల్గొంటారు. 8, 9 తేదీల్లో కర్నూలు జిల్లాలో చంద్రబాబు పర్యటన ఉంటుంది. ముందుగా -మిగతా3లో



## ఇన్ని అప్పులు ఉంటే సుపరిపాలన అని చెప్పుకుంటారా?

- ఏపీ అప్పులపై పార్లమెంటులో ప్రశ్నించిన రఘురామ
- వివరణ ఇచ్చిన నిర్మలా సీతారామన్
- ఏపీ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్న పురందేశ్వరి
- ఏపీ అప్పు రూ.4 లక్షల కోట్లకు పైనే అని నిర్మలా సీతారామన్ చెప్పారు
- ఏపీ అప్పు రూ.10 లక్షల కోట్లు ఉండొచ్చని వెల్లడి
- ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**అమరావతి**

ఏపీ అప్పులపై వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు పార్లమెంటులో ప్రశ్నించగా, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నిన్న సమాధానం ఇచ్చారు. దీనిపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఏపీ అప్పు రూ.4 లక్షల కోట్లకు పైనే అని నిర్మలా సీతారామన్ చెప్పారని, అవి కేవలం ఆర్బీఐ గణాంకాలు మాత్రమేనని, వాస్తవానికి ఏపీ అప్పు -మిగతా3లో

## నారా లోకేష్‌పై ఎంపీ భరత్ సంచలన వ్యాఖ్యలు.



**అమరావతి ,సెప్టెంబర్ 3,( జనసూర్య శ్రీ ప్రత్యేక ప్రతినిధి):-**

టీడీపీ నేత నారా లోకేష్‌పై రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల గ్రామంలో రెండు కోట్లతో నిర్మించనున్న వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ భరత్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం నల్లజర్ల సొసైటీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ భరత్ మాట్లాడారు. ప్రజల కోసం చేసేదాన్ని పాదయాత్ర అంటారు గాని ,ఒళ్లు తగ్గించుకోవడానికి చేసేదాన్ని పాదయాత్ర అనరంటూ విమర్శలు గుప్పించారు. ప్రజలు పడుకున్న తర్వాత అర్ధరాత్రి సమయంలో చేసే యాత్రను ఏమంటారో నారా లోకేష్ సమాధానం చెప్పాలన్నారు. గూగుల్‌లో పప్పు అని కొడితే నారా లోకేష్‌ను చూపిస్తుందని, దొడ్డిదారిన ఎమ్మెల్సీగా మంత్రిగా అయిన నారా లోకేష్ తన పదవి కాలంలో ఏం సాధించారో చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీ అమలు చేయలేని పథకాలతో ప్రజలను మోసం చేసేందుకు మరోసారి ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్రంలో కోటీ 20 లక్షల మంది మహిళలు ఉండగా ,వారిలో బీపీఎల్ కింద 80 లక్షల మంది వస్తారని, వారందరికీ ఏడాదికి నాలుగు సిలిండర్లు ఉచితంగా అందిస్తారా తెలుగుదేశం పార్టీ స్పష్టంగా చెప్పాలన్నారు. పెన్షన్‌కు, ఇన్సూరెన్స్ పథకానికి తేడా తెలియని నారా లోకేష్‌కు ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి లేదని ఎంపీ భరత్ మండిపడ్డారు.

## అక్రమ సంతానానికి తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో హక్కు

-3లో

## ఏపీ ప్రజలు నీ మంత్రుల మాదిరి బుజ్జికన్నలు అనుకున్నావా?



- జగన్‌పై లోకేశ్ విసుర్లు
- ఉంగుటూరులోని చిననింద్రకొలను రోడ్డుపై లోకేశ్ సెల్ఫీ
- దేట్లు మారుతున్నాయి తప్ప రోడ్ల ఫేట్ మారడం లేదని ఎద్దేవా
- సరిగ్గా ఒక రోడ్డు కూడా వేయడం చాతకానివాడు మూడు రాజధానులు కడతాడంటే ప్రజలు నమ్మరన్న టీడీపీ నేత

**ఉంగుటూరు**

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో గుంతలు తప్ప రోడ్డు కనిపించడం లేదని తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం చిననింద్రకొలను గ్రామంలోని ప్రధాన రహదారిపై సెల్ఫీ దిగిన లోకేశ్ దానిని పోస్టు చేసి రోడ్డేది? అని ప్రశ్నించారు. జగన్ అధికారంలోకి వచ్చి 51 నెలలైనా డేట్లు మారుతున్నాయి తప్ప రాష్ట్రంలోని రోడ్ల ఫేట్ మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప పనులు మాత్రం గజం కూడా ముందుకు సాగడం లేదని విమర్శించారు. కాంట్రాక్టర్లకు రూ. 1.30 లక్షల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టడంతో ఎన్నిసార్లు టెండర్లు పిలిచినా జగన్ ముఖం చూసి -మిగతా3లో

# ప్రజలకు మంచి జరగడం వారికి ఇష్టం లేదు

**న్యూఢిల్లీ:** సెప్టెంబర్ 18-22 వరకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు కోసం కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఎగిరి గంతేయాల్సింది పోయి ప్రతిపక్షాలన్నీ అనవసర విమర్శలు చేస్తున్నాయని.. ఒకేసారి అసెంబ్లీ స్థానాలకు, పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తే బోలెడంత డబ్బును, సమయాన్ని ఆదా చేసుకోవచ్చు కదా అని సమాచార, ప్రచార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు.

అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. మా ప్రభుత్వం ఎప్పటినుంచో ఒకే దేశం ఒకే ఎన్నికలు గురించి చెబుతూనే ఉంది. మా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా దీన్ని ఆమోదించారు. ఇదే క్రమంలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఒకకమిటీని కూడా వేశాము. ప్రతిపక్షాల అభిప్రాయాలను కూడా పరిగణన తీసుకోవాలన్న ఉదేశ్యంతో కమిటీలో వారికి కూడా స్థానం కల్పించాం. కానీ అధిర్



రంజాన్ చౌదరి ఈ కమిటీ నుంచి తప్పుకున్నారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో కూడా దీనిపై చర్చ ఉంటుంది. దీనికి కమిటీ సభ్యులు కూడా హాజరవుతారని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే విషయంలో మాట్లాడటానికి వారు ఎప్పుడూ ముందుకు రారు. విలువైన పార్లమెంట్ సమీవేశాల సమయాన్ని వృధా చేయడమే వారికున్న ఏకైక లక్ష్యం. మీరే చూశారు మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో వారు సమయాన్ని ఎలా వృధా చేశారో. అంతెందుకు గతంలో ఒకే దేశం.. ఒకే పన్ను విధానాన్ని తెరపైకి తీసుకొస్తూ జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినప్పుడు కూడా వారు ఇదే విధంగా గొడవ చేశారు. కానీ ఈరోజు ఒకే పన్ను విధానం వలన రూ. 90,000 వచ్చే చోట రూ. 1,60,000 ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని అన్నారు. అదే విధంగా ఒకే దేశంలో ఒకే ఎన్నికల నిర్వహిస్తే మరింత డబ్బు ఆదా చేయవచ్చని.. బోలెడంత సమయం కలిసొస్తుందని అన్నారు. ఆ డబ్బును ప్రజల సంక్షేమానికి వినియోగించవచ్చని అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేయకుండా సమాలోచన చేయాలని కోరుతున్నానన్నారు.

## లైంగిక వేధింపులు భరించలేక.. ట్యూటర్‌ను పొడిచి చంపిన బాలుడు

దేశ రాజధాని ఢిల్లీలోని జామియానగర్‌లో ఘటన
బాలుడిని కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తూ వీడియో చిత్రీకరణ
విషయాన్ని బయటపెడితే సోషల్ మీడియాలో పెడతానని బెదిరింపు
పేపర్ కటర్‌తో పొడిచి చంపేసిన బాలుడు




తనను లైంగిక వేధింపులకు గురిచేస్తున్న 28 ఏళ్ల ప్రైవేట్ ట్యూటర్ వసీంను ఓ బాలుడు కత్తితో పొడిచి చంపాడు. ఢిల్లీలోని జామియా నగర్ ప్రాంతంలో జరిగిందీ ఘటన. నిందితుడైన బాలుడిని పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్నారు. బాలుడు నేరాన్ని అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. ఆగస్టు 30న ఓ ఇంట్లో మృతదేహం పడి ఉందన్న సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడిని వసీంగా గుర్తించారు. ఆ ఇల్లు అతడి తండ్రిదని, కొన్ని రోజులుగా అది ఖాళీగా ఉందని తెలిసింది. బాధితుడు తన కుటుంబంతో కలిసి జకీర్‌నగర్‌లో ఉంటున్నట్టు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు జరిపిన దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. బాలుడిని కొన్ని రోజులుగా వసీం లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడు. అంతేకాదు, ఆ ఘటనను వీడియో కూడా తీసి బయటకు చెబితే వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని బెదిరించాడు. ఆగస్టు 30న ఉదయం 11.30 గంటల సమయంలో బాలుడిని మరోమారు పిలిచాడు. అప్పటికే అతడి చేష్టలతో విసిగిపోయిన బాలుడు.. వసీంను చంపాలని నిర్ణయించుకున్నాడు. పేపర్ కటర్‌ను వెంట తీసుకెళ్లిన బాలుడు.. వసీం తనపై లైంగికదాడికి యత్నించిన వెంటనే కత్తితో పొడిచి చంపేసినట్టు పోలీసులు తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ ధర రూ.3000 వరకు పెరుగుతుంది

**కోల్కతా:** జల్‌పైగురి జిల్లాలోని ధుప్‌గురి ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ బీజేపీ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే ఈసారి గ్యాస్ ధర రూ. 3000 అవుతుందని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై రూ. 200 తగ్గించడంపై స్పందిస్తూ డైమండ్ హార్బర్ ఎంపీ అభిషేక్ బెనర్జీ బీజేపీ పార్టీపైనా ప్రధాని నరేంద్ర మోదీపైనా తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రధాని గ్యాస్ సిలిండర్ ధరను తగ్గిస్తూ ఇది రక్షాబంధన్ కానుక అంటారు.. ఏ.. రక్షాబంధన్ ఐదేళ్లకు ఒక్కసారే వచ్చిందా ఏంటి? ఎన్నికలు దగ్గర పడుతున్నందున ప్రధాని కొత్త డ్రామాకు తెర తీశారన్నారు. 2024 ఎన్నికల్లో ఒకవేళ బీజేపీ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే మాత్రం గ్యాస్ ధర రూ. 3000కు చేరుతుందని అన్నారు. అదే కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే మాత్రం ఒక సిలిండర్ ధర కేవలం రూ. 500కే అందిస్తామని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని అన్నారు.. మీకెవరికైనా ఆ డబ్బులు వచ్చాయా అని ప్రశ్నించారు. కేంద్రం ఆ డబ్బులు ఇవ్వకపోగా ఉపాధి హామీ నిధులను నిలిపివేసిందని అన్నారు. వందరోజుల పని దినాలు పథకం కింద పని చేసిన వారికి కూడా డబ్బులు ఎగ్గొట్టారని ఆరోపణలు చేశారు. పైగా వారంతా ఇక్కడికొచ్చి బాంగ్లాదేశ్ నినాదమైన 'జోయ్ బెంగాల్' ని ఇక్కడ బెంగాల్‌లో నినదించి ఈ ప్రాంతాన్ని అవమానిస్తారు. సెప్టెంబర్ 5న జరగబోయే



ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని ఘోరంగా ఓడించాలని ఈ ఓటమికి ఆ అభ్యర్థి ఇంట్లో నుంచి బయటకు రావడానికి కూడా సిగ్గుపడాలని ప్రజలను అభ్యర్ధించారు. ఈ దెబ్బతో బీజేపీ పార్టీకి ప్రజల బలం ఏమిటో తెలిసి రావాలని అన్నారు. ఈ సందర్భంగా అభిషేక్ ఈ ఉపఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే సీఎంతో మాట్లాడి ధుప్‌గురికి మూడు నెలలో సబ్ డివిజన్ హోదా కల్పిస్తామని అన్నారు. అభిషేక్ బెనర్జీ వ్యాఖ్యలపై స్పందించిన ప్రతిపక్ష నేత సువెందు అధికారి.. ముందు ఆశా వర్కర్ల జీతాలు, గ్రూపు-డి ఉద్యోగుల జీతాలు ఎందుకంత తక్కువగా ఉన్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రంతో సమానంగా డీఏ చెల్లించే విషయమై ఎంతకాలం ఎదురుచూడాలని ప్రశ్నించారు. మరో బీజేపీ నేత సమీక్ భట్టాచార్య మాట్లాడుతూ.. అభిషేక్ బెనర్జీకి రాజ్యాంగం పట్ల కొంచెం కూడా గౌరవం లేదని ఉంటే ఎన్నికల సమయంలో ఆచరణసాధ్యం కానీ హామీలు ఇచ్చేవారు కాదని విమర్శించారు.

## ఇస్రో విజయాలకు మతం రంగు పులమాలనుకుంటున్నారు

ఇస్రో విజయాలను రాజకీయాలకు మోదీ వాడుకోవాలనుకుంటున్నారన్న నారాయణ
దేశంలోని కొన్ని కారణాల వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్య
దేశం మొత్తం ఒకే పార్టీ ఉండాలని మోదీ అనుకుంటున్నారని విమర్శ

అంతరిక్ష రంగంలో మన దేశ ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న ఇస్రోను ప్రతి ఒక్కరూ అభినందించాలని సీపీఐ నేత నారాయణ అన్నారు. అయితే ఇస్రో విజయాలకు కూడా మతం రంగు పులమాలని ప్రధాని మోదీ చూస్తున్నారని మండిపడ్డారు. ఇస్రో కృషిని రాజకీయాలకు వాడుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. దేశ వ్యాప్తంగా నెలకొన్న కొన్ని కారణాల వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చిందని... ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని చెప్పారు. దేశ వ్యాప్తంగా బీజేపీ గ్రాఫ్ పడిపోయిందని అన్నారు. ఎన్డీయే కూటమిలో ఒక 8 పార్టీలు తప్ప



మిగిలినవన్నీ ఉత్తుత్తి పార్టీలేనని ఎద్దేవా చేశారు. దేశం మొత్తం ఒకే పార్టీ ఉండాలని మోదీ చూస్తున్నారని అన్నారు. జమిలీ ఎన్నికలు అంటూ హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు.

## ఈసారి మా గెలుపును అడ్డుకోవడం ఎవరి వల్ల కాదు

**జైపూర్:** తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే రేపాయి. జైపూర్‌లో 'పరివర్తన యాత్ర' ప్రారంభోత్సవంలో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో స్పందించారు. త్వరలో రాజస్థాన్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో దుంగార్పూర్ వేదికగా 'పరివర్తన యాత్ర'ను ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన చేసిన వ్యాఖ్యలను బట్టే అర్థమవుతుంది ఇండియా కూటమి హిందూత్వాన్ని వ్యతిరేకమని.. ఇది ఒకరకంగా హిందూత్వ వారసత్వంపై దాడి చేయడమేనని.. స్టాలిన్ తనయుడు చేసిన వ్యాఖ్యలు ఇండియా కూటమి ఓటు బ్యాంక్ రాజకీయాలకు, బుజ్జగింపు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. డీఎంకే నాయకుడి కుమారుడు.. కాంగ్రెస్ నేత కుమారుడు మారణహోమానికి పిలుపునిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా గతంలో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలను చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆనాడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ రాడికల్ హిందూ సంస్థలు లష్కర్-ఏ-తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల కంటే ప్రమాదమని అన్నారు. మీ హోంమంత్రి సుశీల్ కుమార్ షిండే కూడా ఇది హిందూ ఉగ్రవాదమని అన్నారు. కానీ ఈనాడు సనాతన ధర్మం ప్రజల మనసును గెలుచుకుందని మళ్ళీ మోదీ అధికారంలోకి వస్తే సనాతన పరిపాలన వస్తుందని వారు ఆశాభావంతో ఉన్నారని అన్నారు. అయోధ్యలో రామ మందిరం నిర్మించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ఏళ్ళు అడ్డుకుందని.. మా హయాంలోనే రామ మందిరం నిర్మాణ పనులు మొదలయ్యాయని





జనవరికల్లా మందిర నిర్మాణం పూర్తవుతుందని దాన్ని అడ్డుకోవడం కాంగ్రెస్ వల్ల కాదని అన్నారు. ఇక ఈరోజు ప్రారంభమైన 'పరివర్తన యాత్ర' 19 రోజుల పాటు 2500 కి.మీ కొనసాగుతుందని.. మొత్తం 52 నియోజకవర్గాల్లో 152 చిన్న సభలు.. 54 భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నామని.. అవినీతిలో పీకల్లోతు కూరుకుపోయిన అశోక్ గెహ్లోట్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో తమిళనాడు సీఎం స్టాలిన్ మాట్లాడుతూ ఉదయనిధి వ్యాఖ్యలను సమర్ధించడమే కాదు సనాతన ధర్మం మతం పేరిట ప్రాంతం పేరిట ప్రజలను వేరు చేసే సిద్ధాంతమని అన్నారు. ఉదయనిధి స్టాలిన్ కూడా అమిత్ షా వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ నేను చెప్పిందాంట్లో తప్పేమీ లేదని.. ఒక్క మాట కూడా వెనక్కి తీసుకోబోవడం లేదని స్పష్టం చేశారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించడమంటే మానవత్వాన్ని, సమానత్వాన్ని కాపాడటమేనని అన్నారు. సనాతన ధర్మం వలన అణగారిన వర్గాల తరపునే నేను ఆ మాటలన్నానని తెలిపారు. మాజీ మంత్రి పి చిదంబరం తనయుడు కార్తీ చిదంబరం కూడా ఉదయ నిధి స్టాలిన్ వ్యాఖ్యలను సమర్ధిస్తూ.. కులం దేశానికి శాపమని అన్నారు. చెన్నైలో రైటర్ల సదస్సులో మాట్లాడుతూ స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో పోల్చారు. సనాతన ధర్మాన్ని వ్యతిరేకించలేమని నిర్మూలించడం ఒక్కటే మార్గమని అన్నారు.

## ఘనంగా వంగవీటి రాధా నిశ్చితార్థం... అక్టోబరులో పెళ్లి

త్వరలో ఓ ఇంటివాడు కానున్న టీడీపీ నేత వంగవీటి రాధాకృష్ణ
జక్కం పుష్పవల్లితో రాధా ఎంగేజ్ మెంట్
నరసాపురంలో ఘనంగా నిశ్చితార్థం వేడుక




టీడీపీ నేత వంగవీటి రాధాకృష్ణ త్వరలో ఓ ఇంటివాడు కానున్నారు. వంగవీటి రాధా నిశ్చితార్థం జక్కం పుష్పవల్లితో నేడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఇరు కుటుంబాల వారు హాజరై కాబోయే దంపతులను దీవించారు. ఈ నిశ్చితార్థం నరసాపురంలో పెద్దల సమక్షంలో జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాధా చేసుకోబోయే జక్కం పుష్పవల్లి స్వస్థలం నరసాపురం పట్టణం. ఏలూరు మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కం అమ్మణి, బాబ్జీ దంపతుల చిన్న కుమార్తె పుష్పవల్లి. వంగవీటి రాధా, పుష్పవల్లిల వివాహం అక్టోబరులో జరగనున్నట్టు తెలుస్తోంది. కాగా, రాధా ఓ ఇంటివాడు కానుండడంతో అభిమానులు సంతోషిస్తున్నారు.

## ఏపీకి ఐదు రోజుల పాటు భారీ వర్ష సూచన



ఆంధ్రప్రదేశ్ లో రాబోయే ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. ఉత్తరాంధ్ర, యానాం జిల్లాల్లో ఈ నెల 8 వరకు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో ఈ నెల 7 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. ఇక, ఇవాళ ఏపీలో చాలాప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. అత్యధికంగా పల్నాడు జిల్లా అచ్చంపేటలో 97.6 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్టు అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ప్రకాశం జిల్లా చీమకుర్తిలో 92.8 మిమీ, పల్నాడు జిల్లా మాచర్లలో 81.2 మిమీ, నెల్లూరు జిల్లా కందుకూరులో 80.4 మిమీ వర్షపాతం నమోదైంది.


## క్లాసులో గొడవపడిన ముస్లిం విద్యార్థులు...



కర్ణాటకకు చెందిన ఓ టీచర్ చేసిన వ్యాఖ్యలు ఓ వర్గం వారిని ఆగ్రహావేశాలకు గురిచేశాయి. శివమొగ్గ జిల్లాలోని ఓ గవర్నమెంట్ పాఠశాలలో మంజులాదేవి ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. అయితే తన క్లాసులో ఇద్దరు ముస్లిం విద్యార్థులు గొడవ పడుతుండగా, మంజులాదేవి వారిని ఉద్దేశించి "పాకిస్థాన్ వెళ్లి కొట్టుకోండి... ఇది హిందూ దేశం" అన్నట్టుగా ఆమెపై ఆరోపణలు వచ్చాయి. టీచర్ చేసిన వ్యాఖ్యలను ఆ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు తెలిపారు. దాంతో మండిపడిన ఆ విద్యార్థుల కుటుంబ సభ్యులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన అధికారులు మంజులాదేవిని బదిలీ చేశారు. ఈ విషయం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లడంతో పోలీసులు కూడా టీచర్ వ్యాఖ్యలపై విచారణ ప్రారంభించారు.

## ఆదిత్య ఎల్-1 కక్ష్యను విజయవంతంగా పొడిగించిన ఇస్రో

తొలి భూ కక్ష్య పొడిగింపు విన్యాసాన్ని విజయవంతంగా చేపట్టిన ఇస్రో
16 రోజుల పాటు భూ కక్ష్యలోనే చక్కర్లు కొట్టనున్న ఆదిత్య
సెప్టెంబర్ 5న రెండో భూ కక్ష్య పెంపు విన్యాసాన్ని చేపట్టనున్న ఇస్రో




సూర్యుడిని అధ్యయనం చేయడం కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఆదిత్య ఎల్-1 ప్రయోగాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. పీఎస్ఎల్వీ సీ57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్-1ను నిన్న శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుంచి విజయవంతంగా నింగిలోకి ప్రవేశపెట్టింది. మరోవైపు ఆదిత్య ఎల్-1 ఉపగ్రహం తొలి భూ కక్ష్య పెంపు విన్యాసాన్ని ఈరోజు ఇస్రో విజయవంతంగా చేపట్టింది. దీంతో ఉపగ్రహం ఇప్పుడు 245 %శ% 22,459 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలోకి ప్రవేశించింది. రెండో భూకక్ష్య పెంపు విన్యాసాన్ని సెప్టెంబర్ 5న తెల్లవారుజామున 3 గంటలకు నిర్వహించనున్నట్టు ఇస్రో తెలిపింది. 16 రోజుల పాటు ఆదిత్య ఎల్-1 భూ కక్ష్యలోనే చక్కర్లు కొడుతుంది. ఆ తర్వాత సూర్యుడి దిశగా సుదీర్ఘ ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఎల్1 పాయింట్ వద్దకు చేరుకుని సూర్యుడిపై పరిశోధలను చేస్తుంది. ఆదిత్యలో 7 పరిశోధన పరికరాలున్నాయి. ఇవి సూర్యుడి పొరలైన ఫొటో స్ఫియర్, క్రోమో స్ఫియర్, వెలుపల ఉండే కరోనాను అధ్యయనం చేస్తాయి. వీటితో పాటు సౌర జ్వాలలు, సౌర రేణులువు, అక్కడి వాతావరణం గురించి శోధిస్తాయి.

# బాబుకు ఐటీ నోటీసులు.. తేలుకుట్టిన దొంగల్లా కూర్చోవడం ఏంటి?'

**అమరావతి:** చంద్రబాబు అవినీతి బండారం బయటపడిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ముడుపులపై ఐటీ పూర్తి ఆధారాలతో నోటీసులు ఇచ్చిందని, ఐటీ నోటీసులపై చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. "నోటీసులపై చంద్రబాబు అభ్యంతరాలను ఐటీ శాఖ తోసిపుచ్చింది. ఐటీకి లేఖలు రాసారే తప్ప ఆరోపణలను చంద్రబాబు ఖండించలేదు. ముడుపులు తీసుకోలేదని చంద్రబాబు ఎందుకు చెప్పలేకపోతున్నారు?. మనోజ్ వాసుదేవ్ పార్థసాని చెప్పిన విషయాలపై ఎందుకు మాట్లాడరు?. నోటీసులు ఎవరు ఇవ్వాలో కూడా చంద్రబాబే చెబుతారా?" అంటూ ఎమ్మెల్సీ డొక్కా దుయ్యబట్టారు.

"ఐటీ శాఖ తన విధులు తాను నిర్వర్తిస్తుంది. ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత చంద్రబాబుకు ఉంది. ఐటి శాఖ నోటీసులపై ఎల్లో మీడియా ఎందుకు స్పందించడం లేదు. తాను హరిశ్చంద్రుడినంటూ మాటలు చెప్పే బాబు ఇప్పుడు ఏం చెబుతారు?" అంటూ ఆయన ధ్వజమెత్తారు.

డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ ఏమన్నారంటే..

**నైతిక బాధ్యత నుంచి చంద్రబాబు తప్పించుకోలేరు**

ఐటీ శాఖ (ఆదాయ పన్ను శాఖ) చంద్రబాబుకు జారీ చేసిన నోటీసులపై ఎందుకు నోరు విప్పరని మాజీ ఎమ్మెల్సీ డొక్క మాణిక్య వరప్రసాద్ ప్రశ్నించారు. ఆదాయ పన్ను శాఖ చట్ట ప్రకారమే పనిచేస్తున్నారు. ఏ వ్యక్తి, సంస్థల ఆర్థిక లావాదేవీలు, వ్యాపారాల్లో తేడాలుంటే ఐటీ శాఖ నోటీసులు ఇస్తారు. అలా ఐటీ శాఖ చంద్రబాబుకు నోటీసులు జారీ చేసింది. 2014–19లో రూ.118 కోట్లు మనీ ల్యాండరింగ్ ద్వారా చంద్రబాబుకు అందించామని మనోజ్ పార్థసాని చెప్పారని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. సెంట్రల్ ఐటీ శాఖకు విచారణ పరిధి లేదని.. ఫలానా ఆఫీసు చేయాలని టెక్నికల్ ఇష్యూను చంద్రబాబు లేవనెత్తారు కానీ.. సమాధానం ఇవ్వలేదు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు సమాధానం చెప్పాల్సిన నైతిక బాధ్యత చంద్రబాబుపై ఉంది. కేవలం ఐటీ శాఖకు లేఖలు రాసారే తప్ప ఆరోపణలను చంద్రబాబు ఖండించలేదు.ముడుపులు తీసుకోలేదని చంద్రబాబు ఎందుకు చెప్పలేకపోతున్నారు.

**చంద్రబాబును కస్టడీలోకి తీసుకుని విచారించాలి**

చంద్రబాబును ఐటీ శాఖ షోకాజ్ నోటీసు ఇచ్చి సమాధానం అడిగింది. సమాధానం ఆలస్యం అయితే వెంటనే చంద్రబాబును పిలిపించి కస్టడీలోకి తీసుకుని విచారణ చేయాలి. ఎలా ఈ వేల కోట్ల రూపాయలు మాయం అయ్యాయో విచారించాల్సిన బాధ్యత ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు ఉంది. ఆదాయపు పన్ను శాఖ ఇచ్చిన నోటీసుకు చంద్రబాబు ధైర్యంగా వచ్చి సమాధానం చెప్పొచ్చు కదా. కేంద్రంలో అనేకసార్లు ప్రభుత్వాన్ని నడిపించానని



చెప్పుకునే చంద్రబాబు ఎందుకు సమాధానం చెప్పరు. కనీసం ఒక రింగ్ కూడా లేదని హరిశ్చంద్రుడిని అంటూ పదేపదే చెప్పుకునే చంద్రబాబు ఇప్పుడు ఏం చెబుతారు? ఐటీ నోటీసులపై ప్రజల ముందుకు వచ్చి చంద్రబాబు సమాధానం చెబితే.. మంచిది కదా. ప్రజాజీవితంలో ఉన్న మిగిలిన వారికి ఒక ట్రెండ్ సెట్ చేసిన వారు అవుతారు. పైగా నోటీసులు ఎవరు ఇవ్వాలో కూడా చంద్రబాబే చెబుతారా?

**విక్కీ జైన్, మనోజ్ పార్థసాని చంద్రబాబుకు తెలీదా?**

విక్కీ జైన్, మనోజ్ పార్థసాని ఎవరో చంద్రబాబుకు తెలీదా? విక్కీ జైన్ ద్వారా చంద్రబాబుకు డబ్బు చేరవేశారని ఐటీ శాఖ చెబుతోంది. ఒకవేళ విక్కీ జైన్ ఎవరో చంద్రబాబుకు తెలియదని చెప్పమనండి. వాళ్ల వాట్సాప్ చాట్స్‌లో ఈ వివరాలన్నీ ఉన్నాయి. చంద్రబాబు పేరును ఐటీ శాఖకు వాళు చెప్పారు. ఐటీ శాఖ పూర్తిగా దర్యాప్తు చేస్తే మరింత డబ్బు వివరాలు బయటపడతాయి.

**అమరావతిలో చంద్రబాబు అవినీతిలో దొరికింది కొంతే...**

చంద్రబాబు హయాంలో అమరావతిలో జరిగిన అనేక లావాదేవీల్లో ఐటీ శాఖ కేవలం రూ.118 కోట్లను మనోజ్ పార్థసాని ద్వారా పట్టుకున్నారు. నోటీసులు ఇచ్చిన ఐటీ శాఖ పరిధి గురించి చంద్రబాబు ప్రశ్నిస్తున్నారు. ఐటీ నోటీసులు జూబ్లిహిల్స్ శాఖ మాత్రమే ఇవ్వాలని, సెంట్రల్ ఆఫీస్ ఎలా ఇస్తుంది అనటం కాదు. ఇది చంద్రబాబు చేయాల్సిన పనికాదు. అవన్నీ చంద్రబాబు కోర్టుల్లో తేల్చుకోవాలి. ప్రజాజీవితంలో ఉన్న ఒక సీనియర్ రాజకీయ నాయకుడుగా ప్రజలకు ఐటీ నోటీసులపై వివరణ ఇవ్వాలి. విక్కీ జైన్, మనోజ్ పార్థసాని తెలియదని.. ఆ డబ్బు రాలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉంది.

**ఎల్లో పత్రికల్లో ఎందుకు రాయరు?**

చంద్రబాబుకు ఐటీ నోటీసులపై ఎల్లో మీడియాలో ఒక్క పత్రిక రాయదు. ఒక్కరు డిబేట్ చేయరు. చంద్రబాబే నాలుగుసార్లు ఐటీ శాఖకు సమాధానాలు ఇచ్చారు. ఇప్పుడు ఈ విషయం మీద చంద్రబాబు ఉలుకుపలుకు లేదు. ఇది అవినీతి సొమ్ము కాదా? దీనిపై ఏచట్టం క్రింద చర్యలు తీసుకోరా? ఐటీ శాఖ తక్షణం ఆ ప్రజాధనాన్ని ట్రెజరీకి అందించటానికి విక్కీ జైన్, మనోజ్ పార్థసానిని కస్టడీలోకి తీసుకుని విచారించాలి. దీంతో పాటు ఏమేమి జరిగాయో విచారించాలి. ఆ పత్రికలు చాలా విషయాలు రాస్తాయి. మరి, బాబు అవినీతి విషయంపై పత్రికలు ఎందుకు దాస్తున్నాయి. పత్రికల్లో రాస్తే మీ సొమ్ము ఏమైనా పోతుందా? ప్రజలకు వాస్తవాలు తెలిస్తే తప్పా? రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మీకు నచ్చినవే.. రాయటానికి పత్రికల్లో రాస్తారా? ప్రజాధనం దుర్వినియోగంపై వార్తలు ప్రజలకు అందివ్వరా? పత్రికలకు కూడా ఇది మంచిపద్ధతి కాదు. రోజుకో అంశం రాస్తున్నారు కదా. ఇది కూడా రాస్తే ప్రజాధనం ఏమైందో... ప్రజలు నిర్ణయించుకుంటారు. ఏదైనా పథకంలో ఏమైన లోటుపాట్లు ఉన్నాయని కాగ్ లేక కేంద్రమో చెబితే.. గగ్గోలు పెట్టే మీడియా, చర్చలు పెట్టే మేధావులు చంద్రబాబుకు ఐటీ నోటీసులపై ఎందుకు స్పందించరు. కాగ్ ఒక అభ్యంతరం తెలిపితే దోపిడీ అని బ్యానర్ ఐటమ్స్‌తో రాస్తారు. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన డబ్బు పక్కదారి పడితే ఎందుకు డిబేట్లు పెట్టరు. భారీగా మీడియాలో ఎందుకు రాయరు. చంద్రబాబు, మీడియా తేలుకుట్టిన దొంగల్లా కూర్చున్నారు. 2022లోనే చంద్రబాబుకు ఐటీ శాఖ నోటీసులు ఇవ్వటం జరిగింది. నాలుగు సార్లు ఐటీ శాఖకు చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ఆ వివరాలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి. సీక్రెట్ డాక్యుమెంట్స్ సంపాదించి మీడియా వార్తలు రాస్తారు. చంద్రబాబు నోటీసులపై ఎందుకు రాయరు. ఐటీ శాఖ తక్షణం విక్కీ జైన్, మనోజ్ పార్థసానిని లోతుగా విచారించి ప్రజాధనం ఏమైందో కనుక్కోవాలని డొక్కా డిమాండ్ చేశారు.

**మీడియా ప్రశ్నలకు సమాధానం ఇస్తూ..**

2023 ఆగస్టు 4న చంద్రబాబుకు ఐటీ శాఖ షోకాజ్ నోటీసు ఇచ్చింది . గత రెండేళ్లుగా ఇది జరుగుతోంది. సాక్ష్యాధారాలు లేకుండా ఐటీ శాఖ నోటీసు ఇస్తుందా? ఎలా సాధ్యం అవుతుంది. తక్షణం విక్కీ జైన్, మనోజ్ పార్థసానిని కస్టడీలోకి తీసుకుని ప్రజాధనాన్ని ట్రెజరీకి అప్పజెప్పాలి. ఐటీ శాఖ ఆధారాలతో సహా నోటీసు ఇచ్చింది. తర్వాత సీబీఐ క్రిమినల్ చార్జిషీటు దాఖలు చేయటం ఆటోమ్యాటిక్‌గా జరుగుతుంది. మేం కూడా సీబీఐ దర్యాప్తు కావాలని డిమాండ్ చేస్తున్నాం. తప్పకుండా కేంద్ర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయాలి కూడా. ప్రజాధనం దుర్వినియోగం అరికట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం కూడా ఉంది. కేంద్ర సంస్థలు, సీబీఐ, ఐటీ దర్యాప్తు చేయాలి. విక్కీ జైన్, మనోజ్ పార్థసానినితో పాటు దీనివెనుక ఉన్న పెద్దలూ వస్తారు. తద్వారా ప్రజాధనం ఎంత వెనకుందో తెలుస్తుంది. ఎన్టీఆర్ నాణెం విడుదల రోజున చంద్రబాబు పడిన అవస్థలు చూడలేకపోయాం. నడ్డాను బ్రతిమిలాడటానికి చంద్రబాబు చాలా ప్రయత్నించారు

## ఏపీ ప్రజలు నీ మంత్రుల మాదిరి బుజ్జికన్నలు అనుకున్నావా?..



-మొదటి పేజి తరువాయి

టెండర్లు వేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని అన్నారు. సరిగ్గా ఒక రోడ్డు వేయడం చేతకాదని, కనీసం ఒక బస్ షెల్టర్ కూడా కట్టడం చేతకాని జగన్.. ప్రాజెక్టులు, రాజధానులు కడతానంటే నమ్మడానికి ఏపీ ప్రజలు ఆయన మంత్రుల మాదిరి బుజ్జికన్నలు కాదన్న విషయాన్ని జగన్‌రెడ్డి గుర్తుపెట్టుకోవాలని లోకేశ్ సూచించారు.

## చంద్రబాబు జిల్లాల పర్యటన షెడ్యూల్ ఖరారు



-మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1 గంటకు బళ్లారి చేరుకోనున్న చంద్రబాబు నాయుడు గారు... అక్కడ తెలుగు ప్రజలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం రాయదుర్గం నియోజకవర్గం పర్యటనలో పాల్గొంటారు. 'బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజుల పాటు పార్టీ కార్యకర్తలు, నేతలు ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి మొదలైన ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల్లో కార్యకర్తలు, నేతలు పాల్గొంటున్నారు.

# ముందస్తుకు ఏపీ సిద్ధమేనా?

ఏపీలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు వస్తాయని ఇప్పటిదాకా భావించినా.. జాతీయ స్థాయిలో మారుతున్న సమీకరణాలతో ముందస్తు ఊహాగానాలు జోరందుకున్నాయి. అటు అధికార పార్టీ ఎప్పుడైనా ఓకే అంటోందా? విపక్షాలు కూడా యుద్ధానికి సిద్ధమేనంటూ సవాల్ చేస్తున్నాయా? పార్టీలు వ్యూహాలు అలా ఉంటే.. అటు ఎన్నికల సంఘం కూడా ఆగస్టు మొదటివారంలోనే రిటర్నింగ్ అధికారులను నియమిస్తూ ఆదేశాలివ్వడం కూడా ముందస్తుపై అలజడికి కారణమైంది.

ఏపీలో ముందస్తు ఎన్నికలపై ప్రచారం కొత్తకాదు. చాలాకాలంగా దీనిపై ఊహాగానాలున్నాయి. అయితే అధికారపార్టీ పలుసందర్భాల్లో వార్తలను ఖండించడమే కాదు. ప్రజాతీర్పుకు కట్టుబడి ఐదేళ్లపాటు పూర్తిగా ప్రజాపాలన అందిస్తామని గతంలోనే ప్రకటించారు సజ్జల రామకృష్ణారెడ్డి. అయితే ఇప్పటిదాకా అనుమానం మాత్రమే ఉండేది కానీ కేంద్రంలో మారుతున్న సమీకరణాల్లో ఏపీలోనూ ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ప్రచారం జరుగుతోంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంటున్న కేంద్రం డిసెంబర్‌లోనే ఎన్నికలు పెడతారంటూ చర్చ మొదలైంది. పార్లమెంట్‌కు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే ఏపీలోనూ ముందుగానే వచ్చే అవకాశం ఉంది. అయితే వన్ నేషన్– వన్ ఎలక్షన్ మంచి ఆలోచనే అయినా.. సాధ్యమేనా అన్న సందేహాలు తమకున్నాయని అధికార వైసీపీ అంటోంది. పార్టీలను సంప్రదించిన తరువాతే కేంద్రం దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి. ఎలాగూ ఏపీలో ఆరు నెలల్లో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి రెండు మూడు నెలల ముందు ఎన్నికలు వచ్చినా ఇబ్బందేం లేదంటోంది పార్టీ.

అటు విపక్షాలు కూడా మారుతున్న పరిణామాలతో అప్రమత్తం అయ్యాయి. సమయం లేదు మిత్రమా అంటూ ఎన్నికలకు సిద్ధమివ్వాలని కేడర్‌ను సమాయత్తం చేస్తున్నాయి పార్టీలు. జమిలిని స్వాగతిస్తున్నామన్నామంటోంది జనసేన. సాధ్యసాధ్యాలపై చర్చ జరిపిన తర్వాత నిర్ణయం ఉంటుందన్నారు. అయితే రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూస్తామంటోంది. పొత్తులపైనా చర్చలు జరుగుతున్నాయని ఈ పార్టీ కీలక నేత నాదెండ్ల మనోహర్ అన్నారు. రాజకీయ పార్టీలే కాదు ఎన్నికల సంఘం కూడా ఏపీలో ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఓటర్లజాబితా సవరణ మొదలైంది. అటు రాష్ట్ర ఎన్నికల ప్రధానఅధికారి కూడా ఆగస్టు2నే 175 నియోజకవర్గాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులను నియమిస్తూ గెజిట్ విడుదల చేశారు. దీంతో ముందస్తుపై ఊహాగానాలు మరింత జోరందుకున్నాయి. నిజంగానే ముందస్తు వస్తాయా? వస్తే ఎవరికి లాభం? ఎవరికి నష్టం?

## ఐటీ నోటీసులతో చంద్రబాబుకు హైటెన్షన్

**అమరావతి:** ఐటీ షోకాజ్ నోటీసులపై విచారణను తప్పించుకోవడానికి చంద్రబాబు పడరాని పాట్లు పడుతున్నారు. ఐటీ నోటీసులపై నాలుగు సార్లు సెంట్రల్ హైదరాబాద్ ఆఫీస్‌కు లేఖలు రాసిన చంద్రబాబు.. తనకు ఐటీ నోటీసులు జారీ చేసిన విధానాన్ని తప్పుబడుతున్నారు. జ్యూరిడిక్షనల్ అధికారి కాకుండా సెంట్రల్ ఆఫీస్ నుంచి.. ఐటీ నోటీస్ రావడంపై చంద్రబాబు అభ్యంతర వ్యక్తం చేస్తున్నారు. అభ్యంతరాలను తెలుపుతూ ఐటీ ఆఫీస్‌కు రాసి లేఖలను.. ఐటీ అధికారులు తోసిపుచ్చారు. మరోసారి ఇటీవల తాజాగా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కాగా, టీడీపీ హయాంలో అంటే 2016 నుంచి 2019 మధ్య కాలంలో ఇన్ ఫ్రా సంస్థల సబ్ కాంట్రాక్టల ద్వారా రూ.118 కోట్ల ముడుపులు చేతులు మారినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో ఐటీ శాఖ విచారణ చేపట్టింది. బడా ఇన్‌ఫ్రా కంపెనీలకు అమరావతి ప్రాజెక్టుల కాంట్రాక్టులు అప్పజెప్పి.. వాటి ద్వారా సబ్ కాంట్రాక్టుల పేరుతో ప్రజా ధనాన్ని తన ఖాతాల్లోకి మళ్లించుకున్నారాయన. ఆ లెక్క లేని ఆదాయంపైనే ఐటీ శాఖ చంద్రబాబును ప్రశ్నిస్తోంది. చంద్రబాబుకు నగదు ముట్టినట్లు ఐటీ తనిఖీల్లో క్రిస్టల్ క్లియర్‌గా బయటపడింది. నగదు ఎవరెవరికి ఎలా డెలివరీ అయ్యిందో ఉదాహరణలతో వివరించింది కూడా.

## వైఎస్సార్ ఫోటోను చూసినా చంద్రబాబుకు భయం



**విజయవాడ:** టీడీపీ అధినేత చంద్రబాబు ఒక శాడిస్ట్ అంటూ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. 2014–19 వరకూ వైఎస్సార్ విగ్రహాలు పెట్టనివ్వకుండా చంద్రబాబు ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని, వైఎస్సార్ ఫోటోను చూసినా చంద్రబాబు భయపడుతుంటారని ఎద్దేవా చేశారు వెల్లంపల్లి. 'విజయవాడలో రాత్రికి రాత్రి 45 ఆలయాలను కూల్చేసిన దుర్మార్గుడు చంద్రబాబు. సీఎం జగన్ వచ్చాక ఆ ఆలయాన్నింటిని పునర్నిర్మిస్తున్నారు.చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకు వస్తుందా?, వైఎస్సార్ కుటుంబం అంటే గుర్తొచ్చేది అభివృద్ధి సంక్షేమం. చంద్రబాబు అంటే అవినీతి వెన్నుపోటు' అని వెల్లంపల్లి ధ్వజమెత్తారు.

**ఒలింపిక్స్‌లో మెడల్‌కొట్టి డోపింగ్‌లో దొరికినట్టయ్యింది**

చంద్రబాబుకు ఐటీ శాఖ నోటీసులివ్వడంపై మంత్రి సీదిరి అప్పలరాజు తనదైన శైలిలో చమత్కరించారు. చంద్రబాబు పరిస్థితి ఒలింపిక్స్‌లో మెడల్‌కొట్టి, డోపింగ్‌లో దొరికినట్లయ్యిందన్నారు. ' చంద్రబాబుకు ఐటీశాఖ నోటీసులిచ్చింది. లెక్కల్లో చూపని రూ. 118 కోట్లకు చంద్రబాబుకు ఐటీ శాఖ నోటీసులిచ్చింది. బాబుకు ఐటీ నోటీసులపై రామోజీరావు, రాధాకృష్ణ, బీఆర్‌నాయుడు స్పందించరు. బాబు తప్పుల గురించి వారు ప్రజలకు తెలపరు. అమరావతి అనే మాయా ప్రపంచాన్ని చంద్రబాబు సృష్టించారు. అమరావతిలో ఇతురులెవరూ భూమి కొనుగోలు చేయకుండా చట్టం సృష్టించాడు బాబు. చంద్రబాబు పోలవరాన్ని ఏటీఎంలా వాడుకున్నారని ప్రధానే చెప్పారు' అని మంత్రి అప్పలరాజు మరోసారి గుర్తుచేశారు.

## లోకేశ్.. ఇప్పుడెందుకు మాట్లాడటం లేదు కన్నబాబు పొలిటికల్ పంచ్



**కాకినాడ:** టీడీపీ అధినేత చంద్రబాబు ఏం మాట్లాడినా ఎల్లో మీడియా ఆణిముత్యాలు ఏరుకుంటోంది. పచ్చి అబద్దాలను వండి వారుస్తోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఎద్దేవా చేశారు. చంద్రబాబు అవినీతి బాగోతాన్ని బయటపెట్టిన జాతీయ మీడియాపై నారా లోకేశ్ ఎందుకు పరువు నష్టం దావా వేయలేదు అని ప్రశ్నించారు.

**లోకేశ్ పరువు నష్టం దావా ఎందుకు వేయలేదు?**

కాగా, కురసాల కన్నబాబు ఆదివారం కాకినాడలో మీడియాతో మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం ఆధీనంలో నడిచే సంస్థ చంద్రబాబుకు నోటీసులు ఇచ్చింది. చంద్రబాబు ఓ గజదొంగ. అవినీతిలో పక్కా ఆధారాలతో చంద్రబాబు దొరికిపోయాడు. కోర్టులను అడ్డుపెట్టుకుని దర్యాప్తులను ఆపుకోవడం బాబుకు అలవాటే. షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబుకు ముడుపులు చేరాయి. చిన్న చిన్న ఆరోపణలకే పరువు నష్టం దావా వేసిన లోకేశ్.. చంద్రబాబు అవినీతి బాగోతాన్ని బయటపెట్టిన జాతీయ మీడియాపై పరువు నష్టం దావా ఎందుకు వేయలేదు?.

**స్పందించే దమ్ము లేకుంటే దొరికిపోయినట్టే..**

అమరావతి లంచాల కోసం నిర్మించింది. అమరావతి పేరుతో అవినీతివతిని నిర్మించాలనుకున్నాడు. చంద్రబాబు తన పాలనలో ఆర్టీసీని నాశనం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేశారు. చంద్రబాబు గ్యారెంటీలు, ష్యూరిటీలను ప్రజలు ఎప్పుడో? చూసేశారు. ఇంతా జరుగుతున్నా ఎల్లో మీడియా మాత్రం స్పందించడం లేదు. ఐటీ శాఖ నోటీసులపై చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదు. చెప్పే దమ్ము లేకుంటే దొరికిపోయినట్లు అర్థం. 2014లో ఇచ్చిన 600 హామీలకు దిక్కు లేదు. ఇప్పుడు మేం మీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తాం అంటున్నాడు. మూడు లేక నాలుగు గ్యాస్ సిలిండర్లు ఇస్తామంటున్నాడు. దానిని హామీ అంటారా? అంటూ ఎద్దేవా చేశారు.

## ఇన్ని అప్పులు ఉంటే సుపరిపాలన అని చెప్పుకుంటారా?

-మొదటి పేజి తరువాయి



రూ.10 లక్షల కోట్ల వరకు ఉంటుందని పురందేశ్వరి స్పష్టం చేశారు. గతంలోనూ తాను ఇదే విషయాన్ని చెప్పానని అన్నారు. అధిక జీడీపీ అని చెప్పుకుంటూ అధిక మొత్తంలో అప్పులు తీసుకున్నారని ఆరోపణలు చేశారు. మద్యంపై వచ్చే డబ్బును చూపించి ఆదాయం పెరిగిందని పేర్కొనడం సబబు కాదని పేర్కొన్నారు. ఏపీలో పరిశ్రమలు రాకుండా ఆదాయం ఎలా పెరిగిందని పురందేశ్వరి ప్రశ్నించారు. ఇన్ని అప్పులు పెట్టుకుని సుపరిపాలన అంటున్నారని, సుపరిపాలన అంటూ పన్నులు వేయడం ఏంటని నిలదీశారు. అన్ని పన్నులు వేస్తున్నా అభివృద్ధి కనిపించడంలేదని విమర్శించారు.

## అక్రమ సంతానానికి తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో హక్కు: సుప్రీం కోర్టు.

**అమరావతి ,సెప్టెంబర్ 3,( జనసూర్య శ్రీ ప్రత్యేక ప్రతినిధి):–** 2011 నుంచి పెండింగ్‌లో ఉన్న కేసులో చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం ఒక తీర్పును ఇచ్చారు. హిందూ వారసత్వ చట్టం ప్రకారం అక్రమ సంబంధాలతో పుట్టిన బిడ్డలకు తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో హక్కు ఉంటుందని తీర్పు లో స్పష్టం చేశారు. ఈ విషయంలో మునుపటి సుప్రీం కోర్టు తీర్పుతో ప్రస్తుత ధర్మాసనం విభేదించింది. వివాహేతర సంబంధాల కారణంగా పుట్టిన బిడ్డలకూ తల్లిదండ్రుల వారసత్వ ఆస్తిపై హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొంది. శుక్రవారం ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2011 నుంచి పెండింగ్‌లో ఉన్న ఓ అభ్యర్థనపై చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది. హిందూ చట్టాల ప్రకారం వివాహేతర సంబంధాల్లోని సంతానానికీ తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తికి చట్టబద్ధమైన వారసులని స్పష్టం చేసింది. హిందూ వారసత్వ చట్టం కింద హిందూ అవిభాజ్య కుటుంబపు పూర్వీకుల ఆస్తిలో వాటా ఉంటుందని వివరించింది. అక్రమ సంతానానికి ఈ హక్కు ఉండదంటూ గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రస్తుత ధర్మాసనం విభేదించింది.


## ఎవరు అడ్డొచ్చినా విజయవాడ పశ్చిమ నుంచి ఆయనను గెలిపిస్తా: కేశినేని నాని

విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని నాని మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నుంచి ఎవరు అడ్డొచ్చినా బేగ్ ను ఎమ్మెల్యేగా చేస్తానని వ్యాఖ్యానించారు. కేశినేని నాని వ్యాఖ్యలు టీడీపీలో కలకలం రేపుతున్నాయి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి బుద్దా వెంకన్న పోటీ చేసేందుకు ఆసక్తిని చూపుతున్నారు. ఇప్పటికే ఆయన తన మనసులోని మాటను బయటపెట్టారు. మరోవైపు గతంలో ఇదే నియోజకవర్గం నుంచి నాగుల్ మీరా కూడా కూడా టికెట్ ఆశించారు. ఈ నేపథ్యంలో బేగ్ ను రంగంలోకి దింపి గెలిపించుకుంటానని కేశినేని నాని చెప్పడం టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది.

# మోదీ హ్యాట్రిక్‌ను అడ్డుకోవడం సాధ్యమేనా?

ముంబైలో సమావేశమవనున్న 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలకు శుభాశుభ వార్తలు. వీటిపై అవి తప్పక మేధో మథనం చేసి తీరాలి. తొలుత ప్రతికూల వార్తను చూద్దాం. 2024 లోక్‌సభ ఎన్నికలలోనూ భారతీయ జనతా పార్టీ అగ్రగామిగా కొనసాగనున్నది. కొత్తగా ఏర్పాటైన ప్రతిపక్ష కూటమి సభ్య పక్షాలు సాధించుకునే మొత్తం సీట్ల కంటే బీజేపీ గెలుచుకునే స్థానాల సంఖ్య అధికంగా ఉండే అవకాశమున్నది. నైరాశ్యానికి గురి చేసే ఈ వార్త వెనుక ఒక మంచి పరిణామం కూడా ఉన్నది. కీలక రాష్ట్రాలలో 'ఇండియా' కూటమి పుంజుకోనున్నది. ప్రభుత్వ వ్యతిరేకత, కనీసం కొన్ని కీలక అంశాలపై, బాగా వ్యక్తమవుతోంది. 'మోదానీ' ఆరోపణ ప్రజలపై ప్రభావం చూపడం ప్రారంభమయింది. అయినప్పటికీ 2024 సార్వత్రక పోరు దేశమంతటా రెండు కూటముల మధ్య ఒక గట్టి పోటీగా ఉండనున్నది. గత నెలలో విడుదల చేసిన రెండు దేశవ్యాప్త సర్వేల ఫలితాలు ఈ శుభాశుభ వార్తలను సూచిస్తున్నాయి. వీటిలో ఒక సర్వేను 'ఇండియా టీవీ'కై సిఎన్‌ఎక్స్ నిర్వహించగా మరో సర్వేను 'ఇండియా టుడే'కై 'సి వోటర్' నిర్వహించింది. లోక్‌సభ ఎన్నికలను ఇప్పటికిప్పుడు నిర్వహిస్తే ఫలితాలు ఎలా ఉంటాయన్న విషయమై ఈ రెండు సర్వేల అంచనాలు తుల్యంగా ఉన్నాయి. బీజేపీకి స్పష్టమైన విజయం లభిస్తుంది, అయితే మెజారిటీ తగ్గుతుంది అన్నదే ఆ రెండు సర్వేల అంచనా. 2023 జూలైలో 292 లోక్‌సభ నియోజకవర్గాలలో 44,500మందికి పైగా వయోజనుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా బీజేపీకి 290తో సహా ఎన్డీఏకు మొత్తం 318 సీట్లు వస్తాయనిబీ కాంగ్రెస్‌కు 66తో సహా 'ఇండియా' కూటమికి మొత్తం 175 స్థానాలు కైవశమవుతాయని సిఎన్‌ఎక్స్ అంచనా వేసింది. 2023 జూలై మధ్య నాళ్ల నుంచి ఆగస్టు మధ్య నాళ్ల దాకా 543 పార్లమెంటరీ నియోజకవర్గాలలో దాదాపు 26,000 మంది ఓటర్లతో నిర్వహించిన సర్వేతో పాటు 1,35,000 ఇంటర్వ్యూలతో సేకరించిన సమాచార విశ్లేషణ ఆధారంగా బీజేపీకి 287తో సహా ఎన్డీఏ కూటమికి మొత్తం 306 సీట్లు దక్కుతాయని, కాంగ్రెస్‌కు 74తో సహా 'ఇండియా' కూటమికి 193 స్థానాలు లభిస్తాయని సి వోటర్ వెల్లడించింది. ఈ అంకెలను పూర్తిగా విశ్వసించవలసిన అవసరం లేదు. అసలు ఎన్నికలకు తొమ్మిది నెలల ముందు నిర్వహించిన ఈ సర్వేల ఫలితాలు సూచనాత్మకమైనవి మాత్రమే. ఏమైనా 'ఇండియా' కూటమి నాయకులకు ఈ సర్వేల ఫలితాలలో నాలుగు పాఠాలు ఉన్నాయి. అవేమిటో వివరంగా చూద్దాం. బీజేపీ కనిపిస్తున్నదాని కంటే దుర్బలంగా ఉన్నది అనేది మొదట చెప్పవలసిన విషయం. సీట్ల వాటా కంటే ఓట్ల వాటానే, రెండు కూటముల మధ్య నువ్వా నేనా అనే స్థాయిలో పోటీ ఉంటుందని సూచిస్తోంది. సి వోటర్ సర్వే ప్రకారం ఎన్డీఏ దేశవ్యాప్తంగా 43 శాతం ఓట్లను గెలుచుకుంటుందిబీ 'ఇండియా' భాగస్వామ్య పక్షాలకు లభించే మొత్తం ఓట్లు 41 శాతంగా ఉంటాయి. 2019 ఎన్నికలలో తనకు కంచుకోటలుగా ఉన్న నియోజకవర్గాలు చాలా వాటిలో బీజేపీ ఒక సంతృప్తికర స్థాయికి చేరుకున్నది. వాయవ్య రాష్ట్రాలలో మాత్రమే ఈ పార్టీ తన సీట్లను కోల్పోయే అవకాశమున్నది. బీజేపీ ప్రాబల్యమున్న ఈ రాష్ట్రాలలో 'ఇండియా' కూటమి కొన్ని భారీ లాభాలను, పలు స్వల్ప ప్రయోజనాలను పొందనున్నదని ఉభయ సర్వేలు వెల్లడించాయి. మహారాష్ట్ర, బిహార్‌లలో ఈ కూటమి బాగా ప్రయోజనం పొందనున్నది. మహారాష్ట్రలో ఎన్డీఏ 17 నుంచి 21 సీట్లను నష్టపోవచ్చుని ఉభయ సర్వేలు అంచనా వేశాయి. బిహార్ విషయంలో వాటి అంచనాలలో పెద్ద తేడా ఉన్నప్పటికీ ఎన్డీఏ కనీసం 15 సీట్లను కోల్పోయే అవకాశమున్నదని స్పష్టం చేశాయి. ప్రస్తుతానికి ఈ రెండు రాష్ట్రాలతో పాటు పశ్చిమ బెంగాల్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో 'ఇండియా' కూటమి స్వల్ప లబ్ధితోనే బీజేపీ మెజారిటీని తగ్గించివేయగలదని సర్వేలు స్పష్టం చేశాయి. ఈ నష్టాలను భర్తీ చేసుకోవాలంటే బీజేపీ, తనకు ఇంతవరకు కనీస బలం కూడా లేని రాష్ట్రాలలో ఎన్నో కొన్ని సీట్లను గెలుచుకోవలసిన అవసరమున్నది. అయితే కేరళ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్‌లలో బీజేపీకి స్వల్ప లబ్ధి సైతం అసాధ్యమని ఉభయ సర్వేలు వెల్లడించాయి. తమిళనాడులో బీజేపీ కాకపోయినా దాని మిత్ర పక్షాలు ప్రయోజనం పొందే అవకాశమున్నది. ఓడిషా, తెలంగాణలలో బీజేపీ పరిస్థితి మెరుగయ్యే అవకాశాలు మృగ్యం. కనుక భారతీయ జనతా పార్టీ వ్యూహకర్తలు కలవరపాటుకు గురయ్యేందుకు కారణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకత నిగూఢంగా ఉన్నది. అది అంతకంతకు పెరుగుతున్నది. ఈ వ్యతిరేకత ఎక్కడ ఉన్నదో తెలుసుకుని, దానిని ఎలా ఉపయోగించుకోవాలో ప్రతిపక్ష కూటమి నిర్ణయించుకోవాలి. సి వోటర్ ఇంటర్వ్యూ చేసిన ప్రతీ ఐదుగురిలో ముగ్గురు ప్రభుత్వ పనితీరును (59 శాతం), ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనాదక్షతను (63 శాతం) అంగీకరించారు. జనవరి 2023 నాటితో పోల్చితే ఈ ఆమోదనీయత అతి స్వల్పంగా తగ్గింది. సగం మందికి పైగా ఓటర్లు (52 శాతం) ప్రధానమంత్రి పదవికి నరేంద్ర మోదీకే ప్రాధాన్యమిచ్చారు భారత్ జోడో యాత్ర ఎంతగా విజయవంతమయినప్పటికీ రాహుల్ గాంధీకి ఈ విషయంలో కేవలం 16 శాతం మంది మాత్రమే మద్దతునిచ్చారు. ఈ దృష్ట్యా ప్రస్తుత దశలో ఎన్నికల ప్రధాన నినాదాన్ని మోదీ వర్సెస్ రాహుల్‌గా ప్రతిపక్ష కూటమి రూపొందించడం అవివేకమే అవుతుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే 'కౌన్ బనేగా ప్రధానమంత్రి' అనే విషయమై 'ఇండియా' కూటమి చర్చించడానికి ఇది అనువైన సమయం కానేకాదు. ఆర్థిక వ్యవస్థ స్థితిగతులపై ప్రతిపక్ష కూటమి తన దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరమున్నది. ఇదొక అత్యావశ్యక పాఠం. దేశ ఆర్థిక వ్యవస్థను మోదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరు పట్ల కేవలం 47 శాతం మంది మాత్రమే సంతృప్తి వ్యక్తం చేశారు. వీరు గత జనవరిలో 54 శాతంగా ఉండడం గమనార్హం. ఆర్థిక వ్యవస్థ నిర్వహణ విషయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కంటే నరేంద్ర మోదీ కేవలం 2 పాయింట్ల ఆధిక్యతలో మాత్రమే ఉన్నారు. ఇదే విషయంలో ఎనిమిది నెలల క్రితం మన్మోహన్ కంటే మోదీ 15 పాయింట్ల ఆధిక్యతలో ఉండడం గమనార్హం. 'ఇండియా టుడే' వెల్లడించిన మరొక వాస్తవం (టీవీ కార్యక్రమంలో ఈ అంశం ప్రస్తావన ఎందుకనోలేదు!) : అదానీ గ్రూపుకు అనుకూలంగా మోదీ సర్కార్ నిర్ణయాలు తీసుకుంటుందన్న రాహుల్ గాంధీ ఆరోపణతో మూడింట ఒక వంతు మంది ఏకీభవించలేదు. అదానీ గ్రూపుపై హిండెన్ బర్గ్ నివేదికలలోని ఆరోపణలను అత్యధికులు విశ్వసిస్తున్నారు. నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రాకుండా నిరోధించేందుకు ఈ అంశాలు 'ఇండియా' కూటమికి ఒక స్పష్టమైన అవకాశాన్ని కల్పిస్తున్నాయని మరి చెప్పనవసరం లేదు. లోక్‌సభకు అత్యధిక ప్రతినిధులను పంపించే ఉత్తరప్రదేశ్లో ప్రతిపక్ష కూటమికి అనుకూల పరిస్థితులు లేవు. ప్రస్తుత పరిస్థితులు మెరుగుపడే అవకాశం కూడా కనిపించడం లేదు. 2019 సార్వత్రక ఎన్నికలలో గెలుచుకున్న సీట్ల (62) కంటే 2024లో మరిన్ని సీట్లను బీజేపీ గెలుచుకోనున్నదని ఉభయ సర్వేలు స్పష్టంగా చెప్పాయి. ఈ కీలక రాష్ట్రంలో 2014 నుంచి బీజేపీ ఏ ఎన్నికలలోనూ ఓడిపోలేదన్నది తెలిసిన విషయమే. అత్యధిక ఓట్లు బీజేపీకే లభిస్తాయని కూడా సర్వేలు స్పష్టంగా చెప్పాయి. క్షేత్ర స్థాయిలో సమాజ్‌వాది పార్టీ, కాంగ్రెస్, రాష్ట్రీయ లోక్‌దళ్ ఏకమైనప్పటికీ బీజేపీకి అవి దీటైన పోటీనివ్వలేవు. కాంగ్రెస్‌కు 65 నుంచి 75 సీట్లు మాత్రమే లభించగలవని ఉభయ సర్వేలు స్పష్టం చేశాయి. అయితే 'ఇండియా' భాగస్వామ్య పక్షాలలో కాంగ్రెస్‌కు మాత్రమే తన బలాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలు ఉన్నాయని సర్వేలు స్పష్టంగా చెప్పాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, గుజరాత్, కర్ణాటక, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో పరిస్థితులు కాంగ్రెస్‌కు అనుకూలంగా లేవు. ఈ రాష్ట్రాలలో అన్ని సీట్లలోనూ లేదా అత్యధిక స్థానాలలో కాంగ్రెస్–బీజేపీ మధ్య ముఖాముఖి పోటీ జరగనున్నది. కాంగ్రెస్ తన పరిస్థితులను ఇతోధికంగా మెరుగుపరచుకుని గణనీయమైన సీట్లను సాధించుకోలేకపోతే బీజేపీ మరోసారి అధికారంలోకి రాకుండా 'ఇండియా' ఎట్టి పరిస్థితులలోనూ అడ్డుకోలేదని ఉభయ సర్వేలు ఖండితంగా చెప్పాయి. తృణమూల్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం, జనతాదళ్ (యునైటెడ్), రాష్ట్రీయ జనతాదళ్ తమ తమ ప్రాబల్య రాష్ట్రాలలో పెద్ద సంఖ్యలో సీట్లు సాధించుకున్నప్పటికీ 'ఇండియా'కు పెద్దగా ప్రయోజనముండబోదని మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటకలో కాంగ్రెస్‌కు సీట్ల సంఖ్య స్వల్పంగాను, ఓట్ల వాటా చెప్పుకోదగ్గ స్థాయిలోను పెరగగలదని ఉభయ సర్వేలు చెప్పాయి.

# సాంకేతిక కేంద్రంగా భారత్




నేడు ప్రపంచ మానవాళి 4వ పారిశ్రామిక విప్లవ దశలో వడివడిగా అడుగులు వేస్తున్నాయి. డిజిటల్ టెక్నాలజీ కొత్త రూపును సంతరించుకుంటున్నది. చందమామపై అడుగిడిన చంద్రయాన్–3 ప్రయోగం విజయవంతం కావడంతో భారతానికి ఎదురు లేకుండా పోతున్నది. ప్రపంచ దేశాలు ఇండియా వైపు ఆశ్చర్యపడుతూ, అసూయ కళ్ళతో చూస్తున్నారు. అగ్రదేశాలు ఇండియా సఫలత పట్ల నమ్మలేకుండా ఉన్నారు. అన్ని రంగాల్లో పటిష్ట ప్రగతి అడుగులు వేస్తున్న భారతం నేడు ప్రపంచ దేశాలకు నాయకత్వం వహించే దిశగా వడివడిగా పరుగిడుతున్నట్లు తోస్తున్నది. 1, 2, 3వ పారిశ్రామిక విప్లవ సమయాల్లో ఇండియా ప్రేక్షక పాత్రను మాత్రమే పోషించినట్లు వర్ణించబడుతున్నది. కాని నేడు పరిస్థితులు మారాయి. భారత యువశక్తి టెక్నాలజీ చక్రాల మీద విశ్వాసంతో లక్ష్యాలను అధిగమమిస్తున్నది. చంద్రయాన్–3 ప్రయోగ విజయం మనకు కొత్త ఉత్తేజాన్ని నింపుతున్నది. నేటి 4వ పారిశ్రామిక విప్లవంలో ఇండియా ప్రపంచానికి నాయకత్వం వహించే అన్ని హంగులను అమర్చుకుంటున్నది.

1765లో బొగ్గు, నీటి ఆవిరి శక్తి ఆధార తొలి పారిశ్రామిక విప్లవం ప్రారంభం కాగా, 1870లో చమురు, గ్యాస్ ఆధారిత 2వ పారిశ్రామిక విప్లవం ప్రారంభమైంది. కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్, న్యూక్లియర్ ఆధారిత 3వ పారిశ్రామిక విప్లవం 1969లో వాడుకలోకి వచ్చింది. 2000లో 4వ ప్రారిశ్రామిక విప్లవం డిజిటల్ టెక్నాలజీ, ఇంటర్నెట్, పునరుత్పాదిక శక్తి వినియోగంతో ప్రారంభమైంది నేడు సుస్థిరాభివృద్ధి, మానవ కేంద్రిత సులభ సేవలు, పర్యావరణ పరిరక్షణ లాంటి అంశాలకు సమాధానాలు వెతుకుతూ కృత్రిమ మేధ (ఏఐ–ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్), ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి), బిగ్ డాటా, మెషిన్ లెర్నింగ్(ఎంఎల్), 5జీ టెక్నాలజీ, రోబోటిక్స్, బయోటెక్నాలజీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లాంటి అత్యాధునిక డిజిటల్ సేవలతో మానవాళి మరో అద్భుత 5వ పారిశ్రామిక విప్లవంలోకి అడుగిడుతున్నట్లు తోస్తున్నది. నేటి పారిశ్రామిక విప్లవంతో మానవ జీవన ప్రమాణాలు పెరగడంతో పాటు ప్రపంచ ఆర్థిక స్థితిగతులు, పారిశ్రామిక ఉత్పత్తులు, యంత్ర కార్యదక్షతలు కూడా మెరుగుపడుతున్నాయి. రవాణా వ్యవస్థలు, సమాచార వితరణ/లాజిస్టిక్స్ ప్రక్రియల్లో ఖర్చు విపరీతంగా తగ్గడం, సరఫరా శృంఖలాలు మరింత మెరుగుపడడం, వాణిజ్య ఖర్చులు తగ్గడం జరిగి మానవాళికి మేలును కలిగిస్తున్నది. యువ నైపుణ్య జనాభాను నియంత్రించడం, కొత్త కొత్త టెక్నాలజీలు వెల్లువెత్తడం, ఖచ్చితత్వం మెరుగుపడడం జరుగుతుంది. సమాజంలో అశాంతి, హింసాత్మక ధోరిణులు తగ్గడం, ప్రజా పరిరక్షణ వ్యవస్థలు పటిష్ట పడడం జరుగుతున్నది. అసంఘటిత రంగంలో ఉద్యోగ ఉపాధులు తగ్గడం, శ్రామిక లోకపు మార్కెట్ ప్రభావంతో అసమానతలు పెరగడం, సురక్ష/నీతి/స్వల్ప దీర్ఘకాలిక సామాజిక ఆర్థిక సమస్యలు నెలకొనడం జరుగవచ్చు. వీటికి తోడుగా జాతీయ/అంతర్జాతీయ భద్రతలకు సంబంధించిన సమస్యలతో సంక్షోభాలు పుట్టుకురాచ్చుని అంచనా వేస్తున్నారు. అతి ముఖ్యమైన సవాళుగా వ్యక్తిగత సమాచార భద్రత సాధించడం కష్టం అవుతుందని, దీనితో అనేక ఇతర సమస్యలు ముడిపడి ఉంటాయని హెచ్చరిస్తున్నారు. 4వ పారిశ్రామిక విప్లవ టెక్నాలజీపై ఇండియా పెట్టుబడులు క్రమంగా పెరుగుతున్నాయి. మెషిన్ లెర్నింగ్, 3డి ప్రింటింగ్, డాటా అనాలిసిస్, ఐఓటి వంటి అంశాలు భారత్‌లో కేంద్రీకరించబడి దేశాభివృద్ధికి బాటలు వేయనున్నాయి. రాయబరేలీలో ఏర్పాటు చేసిన ఆధునిక రైల్వే స్మార్ట్ కోచ్ ఫాక్టరీ, సమరత్ స్కీమ్ ద్వారా ఉత్పత్తిదారులు/ వ్యాపారులు/ విక్రేతలు/వినియోగదారులకు మేలుకలగడం, డ్రోన్ టెక్నాలజీ వినియోగ సేవలకు ఊతం ఇవ్వడం, పాన్ ఇండియా 3డీ మ్యాపింగ్ ప్రోగ్రామ్ లాంటి కేంద్ర ప్రభుత్వ చర్యలు 4వ పారిశ్రామిక విప్లవాన్ని కొత్త పుంతలు తొక్కించనున్నాయి. 4వ పారిశ్రామిక విప్లవ ప్రగతితో అన్ని ఆదాయ వర్గాల ప్రజలు, దేశాలు పురోగతిని చవిచూడనున్నాయి. అత్యాధునిక టెక్నాలజీతో అధిక శాతం ప్రజలకు మేలు కలగడం ద్వారా కుటుంబాలు, సంస్థలు, ప్రజా సంఘాలు ప్రగతి పరుగులు పెట్టనున్నాయి. రానున్న అత్యాధునిక టెక్నాలజీతో ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, మానవీయ అంశాలు మరో అడుగు ముందుకు వేయనున్నాయి. ఆధునిక టెక్నాలజీ మార్పులను ఆకళింపు చేసుకుంటూ, ఆ దిశగా సత్వర చర్యలు తీసుకుంటూ, ప్రాంతీయ పరిశ్రమను మార్చుకుంటూ, ప్రపంచ దేశాలకు భారతం మార్గదర్శకత్వం వహించే రోజులు ఎంతో దూరంలోలేవని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఇండియాలో అమలు అవుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఆధార్ ఆధారిత యూపిఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేజ్) చెల్లింపులు, యువ భారతశక్తిని నాణ్యమైన ఉన్నత విద్యతో 4వ పారిశ్రామిక విప్లవ నైపుణ్య నిధిగా మలుచుకోవడం, అంకుర సంస్థలకు ప్రాణం పోయడం, సృజనను ప్రోత్సహించడం, వినూత్న ఆవిష్కరణల్ని అక్కున చేర్చుకోవడం, నూతన టెక్నాలజీ స్థాపనకు పెట్టుబడులు పెట్టడం, స్టార్టప్స్‌కు ఊతం ఇవ్వడం, టెక్నాలజీ (ఆర్ అండ్ డి) పరిశోధనలకు ఆర్థిక నిధులు కేటాయిస్తూ ప్రాధాన్యం ఇవ్వడం, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యాలను నెలకొల్పడం లాంటి రంగాల్లో చెప్పుకోదగిన ప్రగతి సాధించినప్పటికీ చేయవలసింది ఎంతో ఉందని మరువరాదు. జీవనాన్ని సరళం చేయడం, కొత్త అవకాశాలను కల్పించడం, ఉజ్వల భవితకు బాటలు వేయడం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం, డిజిటల్ ఎకానమీని వృద్ధి చేసుకోవడం, యూనివర్సిటీల్లో నైపుణ్య వికాసం/ పరిశోధనలకు పెద్ద పీట వేయడం, ఉన్నత విద్యాలయాలను పరిశ్రమలతో అనుసంధానం చేయడం, నూతన టెక్నాలజీని ఆదరిస్తూ, బోధనలో పట్టు సాధించడం లాంటి రంగాల్లో మరింత శ్రద్ధను తీసుకోవాల్సి ఉన్నది. 4వ పారిశ్రామిక విప్లవ అంశాల్లో భారతం ముందడుగు వేస్తే సమీప భవిష్యత్తులో ప్రపంచానికే భారతం నాయకత్వం వహించగలుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ దిశలో అడుగులు వేస్తున్న భారత ప్రభుత్వం జై విజ్ఞాన్, జై అనుసంధాన్ అనే నినాదాన్ని దిక్కులు పిక్కటిల్లేలా తీసుకోవడం సముచితంగా ఉన్నది. అనేక ఇతర సమస్యలు దేశాన్ని పట్టి పీడిస్తున్నప్పటికీ, ఇప్పటికి భారతం సాధించిన అపూర్వ ప్రగతి అభినందనీయం, అనుసరణీయంగా తోస్తున్నది.

# అఖండ మహిమాన్వితుడు

'పూజ్యాయ రాఘవేంద్రాయ సత్య ధర్మ రథాయచ భజతాం కల్ప వృక్షాయ నమతాం కామధేనవే" శ్రీ గురు రాఘవేంద్ర స్వామి (1595–1671) హిందూ మత ద్వైత సిద్ధాంతానికి సంబంధించిన ఒక ప్రముఖమైన గురువు. 16వ శతాబ్దంలో జీవించారు. ఈయన వైష్ణవాన్ని (విష్ణువుని కొలిచే సిద్ధాంతం) అనునయించారు, మధ్వాచార్యులు బోధించిన ద్వైతాన్ని అవలంబించారు. ఈయనను శిష్యగణం ప్రహ్లాదుడి అవతారంగా భావిస్తారు. తమిళ నాడు లోని కుంభకోణం మధ్వ మఠాన్ని 1624 నుండి 1636 వరకూ మఠాధిపతిగా పాలించి ఆపై ఉత్తరానికి యాత్రలు చేసారు. ఈయన శ్రీమూల రాముడి, శ్రీ పంచముఖ ముఖ్య ప్రాణదేవరు (పంచముఖ హనుమంతుడు) యొక్క పరమ భక్తులు. పంచముఖిలో తపస్సు చేశారు, ఇక్కడ పంచముఖ హనుమంతుణ్ణి దర్శించారు.(హనుమంతుని పంచముఖ దర్శనం శ్రీరామ చంద్రులు తర్వాత దర్శించినది శ్రీ రాఘవేంద్ర తీర్థులు మాత్రమే) మంత్రాలయంలో తన మఠాన్ని స్థాపించారు, ఇక్కడే జీవ సమాధి పొందారు. శ్రీ రామవేంద్ర తీర్థ స్వామి విలక్షణ ప్రతిభగల, అద్భుత మహిమలు నెఱపిన మహనీయుడు. ఈయన తుంగభద్ర తీరమునందు మంత్రాలయము అను ప్రదేశములో శ్రావణ బహుళ ద్వితీయ నాడు (క్రీ.శ.1671) బృందావనములో ప్రవేశించాడు. ఆ దినాన్ని స్వామి ఆరాధనా దినంగా జరుపు కుంటారు. రాఘవేంద్ర తీర్థస్వామి అన్నది ఆ వ్యక్తి సన్యాసాశ్రమపు నామము. పూర్వాశ్రమంలో ఈయన పేరు వెంకట భట్టు. తండ్రి పేరు వీర కృష్ణ భట్టు. తల్లి పేరు గోపమ్మ, ఆ దంపతులకు అతను చివరి కొడుకు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడైన వెంకటభట్టు చాలా తెలివైన వాడు. సంస్కృతంలో, కావ్యములు వేదాలు, మీమాంస మున్నగునవి ఈయన మధురకు చెందిన శ్రీలక్ష్మీ నరసింహాచారి వద్ద చదువు కున్నాడు. తాత శ్రీకృష్ణ దేవాయల ఆస్థాన వైణికుడిగా వుండేవాడు. వెంకట నాథుడి బాల్యం లోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేరదీశాడు. బావ పెంపకంలోనే వెంకట నాథుడు సర్వశాస్త్ర పారంగతుడయ్యాడు. విద్యాభ్యాసానంతరము సరస్వతి బాయిని వివాహం చేసుకుని, పేదరికం కారణంగా, తన కాపురాన్ని కుంభ కోణమునకు మార్చాడు. అక్కడ శ్రీ మధ్వాచార మతగురువులలో ఒకరైన శ్రీ సుధీంద్ర తీర్థ స్వామి వారికి శిష్యుడయ్యాడు. గురువు చెప్పగా శిష్యుడు వ్యాఖ్య వ్రాస్తూ ఉంటూ ఉండేవాడు. ఒకనాడు ఒక ఘటం గురువుకే విడివడలేదు. ఆలోచించి రేపు చెబుతానని గురువు ఆనాటికి పాఠం చూపించాడు. ఆ రాత్రి శిష్యుడు గురువుకు సందేహం వచ్చిన ఘట్టానికి సంబంధించిన వ్యాఖ్య తాను రచించి మరీ నిద్రపోయాడు. మరునాడు గురువు శిష్యుని ఎంతగానో పొగడి అతనికి ఇతర శిష్యుల సమక్షంలో 'పరిమళ ఆచార్య అను బిరుదం ఇచ్చారు. కొన్నాళ్లకు శ్రీ సుధీంద్ర తీర్థస్వామికి జబ్బు చేయగా, తనకు అవసానకాలం సమీపించిన విషయం తెలుసుకుని, తన అనంతరం మధ్వ పీఠం నడవ డానికి వెంకట భట్టే తగిన వాడని నిర్ణయించారు. ఆజ్ఞాపూర్వకంగా గురువు చెప్పినది శిష్యుడు విన్నా, తనకు నడి వయస్సు భార్య యువతి, ముక్కుపచ్చలారని, ముద్దు కుమారుని కలిగి ఉన్న పరిస్థితులలో విచారించి, భగవత్ కైంకర్యంనకే తన భవిష్య జీవితాన్ని అంకితం చేయడానికి కృత నిశ్చయుడయ్యాడు. సుధీంద్రులు వెంకట నాథుని తంజావూరు చెంతగల హనుమంత పురం లోని తన ఆశ్రమానికి తీసుకుని పోయి శాస్త్రోక్తంగా సన్యాస దీక్షనిచ్చి పీఠాధిపత్యం అప్పగించాడు. దీక్షానామం "శ్రీ రాఘవేంద్ర తీర్థస్వామి" అనే పేరు స్వీకరించాడు. కొద్ది కాలానికి అనంతరం సుధీంద్ర తీర్థస్వామి తనువు చాలించాడు. శ్రీ రాఘవేంద్రుడు పీఠ అధిపతి అయ్యాడు. ఈయన ప్రహ్లాదుని అపరావతారమని, అందువలన యెన్నో యోగ మహిమలు నెరప గలుగు తున్నాడని ప్రఖ్యాతి కలిగింది. కాలక్రమాన రాఘవేంద్ర స్వామి వృద్ధుడయ్యాడు. భౌతిక కాయం బృందావనంలో ప్రవేశింపవలసిన కాలం వచ్చిందని తెలుసు కున్నారు. ప్రహ్లాదుడు యాగం చేయడం చేత పవిత్రత కూర్చుకున్నదని ప్రఖ్యాతి గల మాంచాలి అనే గ్రామాన్ని స్వామి తన బృందావన స్థానంగా ఎంచుకున్నాడు. ఆ గ్రామం తుంగభద్ర తీరాన ఆదోని తాలూకా ఉత్తరపు కొనను ఉన్నది.గ్రామదేవత పేరు మాంచాలమ్మ. మాంచాలమ్మ ఆలయాన్ని పట్టి ఆ ఊరికి మాంచాలి అనే పేరు వచ్చింది. స్వామి బృందావనం వెళ్ళాక, అక్కడికి వెళ్లిన రోగులు కుష్టు, మూగ, గుడ్డి మున్నగు దారుణ వ్యాధులతో బాధ పడేవారు. మంత్ర ముగ్ధులయి రోగనిర్ముక్తులు అవుతూ ఉండడం వల్ల దానికి మంత్రాలయం అనే పేరు వచ్చింది. ఆ గ్రామాన్ని నవాబు సిద్ధి మస్సానెత్‌ఖాన్, స్వామికి (మద్రాస్ డిస్ట్రిక్ట్ గెజిటీర్ పునర్ముద్రణ 1916 చాప్టర్ 15 ఆదోని తాలూకా పేజీ 213) శ్రోత్రియంగా ఇచ్చాడు. మద్రాసు గవర్నర్ థామస్ మన్రోకు రాఘవేంద్ర స్వామి చూపిన అద్భుతాలు బళ్లారి జిల్లా గెజిటీర్‌లో చూడవచ్చు. అలా రాఘవేంద్రుల యశశ్చంద్రి కలు దశదిశలా పాకాయి. వెంకన్న పంతులు విశేష ధనం వెచ్చించి అక్కడ స్వామి బృందావనానికి ఏర్పాట్లు చేసి గుళ్లు గోపురాలు కట్టించారు. రాఘవేంద్ర స్వామి సంగీతంలో కూడా నిష్ణాతులే, ఆయన కాలంలో ఆయనో గొప్ప వైణికుడు కూడా. గురువు తరువాత మఠం బాధ్యతలు స్వీకరించి ఆపై దక్షిణ భారత దేశమంతా విజయం చేయటానికి వెళ్లి వచ్చి, మార్గంలో ఎన్నో అద్భుతాలను తన శిష్యబృందానికి చూపిస్తూ మధ్వప్రోక్త ద్వైత సిద్ధాంతానికి బాగా ప్రచారం చేసారు. అసమాన శేముషీ దురంధరుడైన రాఘవేంద్రునికి టిప్పణాచార్య చక్రవర్తిగా బిరుదు లభించింది. వ్యాకరణ శాస్త్రంలో ఆయన ప్రజ్ఞా పాటవాలకు మెచ్చి మహా భాష్యకార బిరుదంతో సన్మానించారు.ఆయన స్వతంత్ర రచనల్లో జైమిని పూర్వ మీమాంస సూత్రాలకు రాసిన భాష్యం భట్ట సంగ్రహం భారతీయ తత్వశాస్త్రానికి అపురూపమైన కానుక. వివిధ భాషలకు సులభంగా వ్యాఖ్యానాలు రచించి మధ్వ సిద్ధాంత ఔన్నత్యాన్ని ప్రతిపాదించాడు. ఐతరేయోపనిషత్తు మినహా తొమ్మిది ప్రధాన ఉపనిషత్తులకు వ్యాఖ్యానాలు రచించాడు. 1671 లో తన శిష్యబృందంతో రాబోయే 800 సంవత్సరాలు జీవించే ఉంటానని చెప్పి మంత్రాలయంలో జీవసమాధి పొందడానికి సంసిద్ధుడైనాడు. క్రీస్తుకు 1671 వ సంవత్సరం శ్రావణ బహుళ ద్వితీయ గురువారం నాడు శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనంలో ప్రవేశించాడు. వేదమంత్ర పఠనం జరుగుతూ ఉండగా స్వామి అందులో కూర్చున్నాడు. అక్కడ చేరిన వేలకొలది భక్తులు హరినామ కీర్తన సాగిస్తూ ఉండగా స్వామి నైమిత్తికాలు పూర్తి చేసుకుని శుచియై చేతిలో వీణను పట్టుకుని సమాధిలో ప్రవేశించాడు. శ్వాసని నిలిపివేసి మనోలయం చేశాడు. గండకీ నది నుంచి తెప్పించిన 1200 సాలిగ్రామాలతో బృందావన సమాధిని మూసివేశారు. సమాధి గతుడైన తర్వాత ఆయన చూపిన మహిమలు, చేసిన అద్భుతాలు కోకొల్లలు. 700 సంవత్సరాలు సూక్ష్మ రూపంలో బృందావనంలో ఉండి తన భక్తులను అనుగ్రహిస్తానని ఆయన ప్రకటన చేశాడు. శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. మంత్రాలయంలోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటలకందనివి. అలజడి, అశాంతి, ఆందోళనలతో నిండిన నేటి నాగరిక సమాజానికి అటువంటి సత్పురుషుల సాహిత్యం, సాన్నిహిత్యం, సాన్నిధ్యం ఎంతో అవసరం. అది నిరంతరం వెలిగే అఖండ జ్యోతి. బ్రతికి ఉండగా జరిపిన అద్భుత మహిమలు స్వామి బృందావనంలో ప్రవేశించాక కూడా చేస్తూ వచ్చాడు. చేస్తూ రావడం చేతనే మంత్రాలయంలో శ్రావణ బహుళ ద్వితీయ ఏటేట గొప్ప తీర్థదినమై వరలుతూ ఉంది. మధ్వమత స్థులేకాక లింగాయతులు మున్నగు భిన్న మతస్థులు కూడా ఈ తీర్థానికి విశేషంగా వస్తారు. తీర్థం మూడు రోజులు సాగుతుంది. స్వామి తీర్థంతో పాటు గ్రామదేవత సంబరం కూడా సాగుతోంది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని శ్రీ రాఘవేంద్ర దేవాలయాలలో, ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 02, 2023 వరకు ఆరాధన నిర్వహించ బడుతున్నాయి. మంత్రాలయంలో ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 4 వరకు శ్రీ రాఘవేంద్ర స్వామి 352వ ఆరాధన మహోత్సవాలు జరగు తున్నాయి. సెప్టెంబర్ 02న శనివారం – శ్రీ గురు రాఘవేంద్ర స్వామి ఉత్తర ఆరాధన, మహారథోత్సవం, సెప్టెంబర్ 03న ఆదివారం – శ్రీ సుజ్ఞాన తీర్థుల ఆరాధన, అశ్వ వాహనోత్సవం, సెప్టెంబర్ 04న సోమవారం – సర్వ సమరోపనోత్సవంతో కార్యక్రమాలు ముగియ నున్నాయి.

# పవన్ జన్మదినం తో.. ఉక్కపోతల నుంచి ఉపశమనం..భద్రతకు భరోసా





ఇన్వర్టర్, సీసీ కెమెరాల, నోట్ బుక్కులు పెన్నుల బహుకరణ
జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి
కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యక్రమాల కార్యదర్శి భవాని రవికుమార్

**అనంతపురం సెప్టెంబర్ 3 (జన సూర్య శ్రీ) :** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం పట్టణంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం లో బాలికల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .అనంతపురంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో లోదాదాపు 160 మంది బాలికలు ఈమధ్య తరచూ విద్యుత్ కోతల వల్ల ఉక్కపోతతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు జయరాం రెడ్డి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మ దినాన్ని పురస్కరించుకొని బాలికల మధ్య కేక్ కట్ చేసి అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.అనంతరం ఉక్కపోతల నుంచి ఉపశమనం కోసం వారికి ఇన్వర్టర్ బహుకరించాడు. అంతేకాకుండా వారి భద్రత కోసం సీసీ కెమెరాలు బహూకరించారు. అలాగే నోట్ బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జయరామిరెడ్డి తో పాటు కార్యక్రమాల రాష్ట్ర కార్యదర్శి భవాని రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాం రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారి విద్యాభివృద్ధి చక్కగా కొనసాగితే రేపటి భావితరానికి పట్టుకొమ్మలుగా నిలబడి భారత్ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేస్తారని తెలిపారు. వారి విద్యాభివృద్ధి కోసం ఇన్వర్టర్, నోట్ బుక్కులు పెన్నులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల కార్యనిర్వాహక కమిటీ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ , జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర , రొల్ల భాస్కర్ , ఆకుల రాఘవేందర్ ,వీర మహిళలు జయమ్మ , అనసూయ , దాసరి సరిత , ఇమామ్ హుస్సేన్ , నౌషాద్ , గిరి , ,వెంకటనారాయణ , మేదర వెంకటేష్ , నారాయణపురం రమణ , శీన , నాగార్జున ,ఆకుల ప్రసాద్ అశోక్ , సంతోష్ , రాయల్ నవీన్ , దేవరాయల విజయకుమార్ , భవాని నగర్ మంజునాథ్ , ప్రవీణ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు, నగర కమిటీ సభ్యులు, జనసేన వీర మహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో విద్యుత్ కష్టాలు

చేతికి అందేంత ఎత్తులో విద్యుత్ తీగలు. పట్టించుకోని ఉన్నత విద్యుత్ అధికారులు..
ఆందోళనలో గిరిజన ప్రజలు

**అనంతగిరి (అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 03 (జన సూర్య శ్రీ)** ప్రభుత్వాలు ఎన్ని మారిన గిరిజన తలరాతలు మారలేదని కనీసం మౌలిక వసతులు కూడా గ్రామాల్లో లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. ఏళ్ల తరబడి విద్యుత్ కష్టాలను గిరిజనులు అనుభవిస్తున్నారు. గ్రామాల్లో అవసరమైననన్ని విద్యుత్ స్తంభాలు ఏర్పాట చేయడంలో విద్యుత్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. పచ్చని చెట్లకు చేతులకు అందేంత ఎత్తులో విద్యుత్ తీగలులో అమర్చి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. దీంతో అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని గిరిజనులు కాలం వెలదీయాల్సిన పరిస్థితులు తలెత్తాయి. వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలను ముట్టుకుని అనేకమంది ప్రాణాలను పోగొట్టుకున్న సందర్భాలు అధికంగానే ఉన్నాయి. ఇలాంటి నేపథ్యంలో పచ్చని చెట్లకు విద్యుత్ తీగల అమర్చి విద్యుత్ సరఫరా విద్యుత్ అధికారులు కొనసాగిస్తున్నారంటే గిరిజన ప్రాణాలు అంటే అధికారులకు లెక్క లేకుండా పోయింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి అనంతగిరి మండల కేంద్రంలో గల పెద్దబిడ్డ పంచాయితీ, ఊట మామిడి గ్రామంలో 32 కుటుంబాలు కలిగి 302 మంది ప్రజలు జీవిస్తున్నారు. గతంలో నిర్మించి ఉన్న విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేసి, కొత్త స్తంభాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈగ్రామాల మధ్యకి అనుకొని ఉన్న చెట్లకు విద్యుత్ ప్రధాన తీగలను వేలాడదీసి విద్యుత్ సరఫరాను అధికారులు కొనసాగిస్తున్నారు. చెట్ల వద్ద నిలబడాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలిసి తెలియని కొంతమంది బాల బాలికలు విద్యుత్ సరఫరా అవుతున్న చెట్లను ముట్టుకుని విద్యుత్ ఘాత గానికి బలి కావలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు ఎన్నో మార్లు సంబంధిత అనంతగిరి విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించుకునే దాఖలాలు లేవని గ్రామస్థులు ప్రకటనలో తెలిపారు. తరచు గ్రామల్లో ప్రజలు తిరిగే సమయంలో ప్రమాదశాతు చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు ఉండడం వలన ఎప్పటికైనా గ్రామాల్లో ప్రాణహాని పొంచి ఉందని స్థానిక గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు . ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ఊట మామిడి గ్రామంలో నెలకొని ఉన్న విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## సిపిఎం సీనియర్ నాయకులు పోలా రామాంజనేయులు మృతి..



సిపిఐ నాయకులు సంతాపం.

**ధర్మవరం టౌన్ సెప్టెంబర్ 3 (జనసూర్య శ్రీ):** పట్టణంలోని సిపిఎం సీనియర్ నాయకులు, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజనేయులు ఆదివారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిపిఐ ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటనారాయణ వెంకటస్వామి శ్రీధర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జేవి రమణ, ఏఐఎస్ఎఫ్ పోతులయ్య, ఏఐవైఎఫ్ రాజా తదితరులు పోలా రామాంజనేయులు మృతి పట్ల సంతాపం తెలిపారు. పోలా రామాంజనేయులు దాదాపు 20 సంవత్సరాలుగా సిపిఎం పార్టీలో ఉంటూ అనేక సేవలు కొనసాగించారు. తొలుత సిపిఐ లో కూడా తన సేవలు కొనసాగించి మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నిక కావడం, తదుపరి సిపిఎం పార్టీలో ఉంటూ రెండవసారి కౌన్సిలర్గా ఉంటూ ప్రజలకు సేవలు కొనసాగించారు. సిపిఎం లో పట్టణ కార్యదర్శిగా, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సేవలు చేస్తూ, తదుపరి ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సేవలు కొనసాగించారు. పోలా రామాంజనేయులు మృతి చెందారన్న సమాచారాన్ని అందుకున్న పలువురు కామ్రేడ్లు, జిల్లా పార్టీ లీడర్లు, స్థానిక లీడర్లు వారి స్వగృహానికి చేరుకొని, సంతాపం తెలిపారు.

## కార్మిక చట్టాల పై అవగాహన సదస్సు నిర్వహించిన బిసీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి. జూనియర్ సివిల్ జడ్జ్ శివపార్వతి.





**ధర్మవరం టౌన్ సెప్టెంబర్ 3 (జనసూర్య శ్రీ )** పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ సివిల్ జడ్జి గీతా వాణి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జీ గీత వాణి , జూనియర్ సివిల్ జడ్జి శివ పార్వతి కార్మిక చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన అసంఘటిత కార్మికులకు కల్పించారు అసంఘటిత రంగంలో కార్మికుల యొక్క పథకాలు వాటి అమలు తీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీలు మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సులో అసంఘటిత కార్మికులకు సమస్యలపై పరిష్కారాన్ని చూపడం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు అమలులో ఏదైనా లోపాలు జరుగుతున్నాయా? అన్న వాటిపై వారు వివరించారు. చట్టం ప్రకారం అసంఘటిత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. న్యాయ విజ్ఞాన సదస్సులు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమస్యల పరిష్కారం కొరకు కోర్టులు కృషి చేస్తున్నాయని తెలిపారు. అసంఘటిత కార్మికులకు, స్త్రీలకు,పిల్లలకు, బలహీన వర్గాలకు న్యాయ సేవా సహాయం పై తప్పనిసరిగా అవగాహన కల్పించుకుంటే న్యాయం జరుగుతుందని తెలిపారు. చట్టం ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. చట్టం అవగాహన చేసుకొనుట ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు గుర్తు చేశారు. తదుపరి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాఘవేంద్ర చట్టము- దాని వలన కలుగు ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, లాయర్ బిల్లే రవీంద్ర, ఎంపీడీవో సౌజన్యకుమారి, లేబర్ ఆఫీసర్ నరేష్ కుమార్, ఎంఈఓ. గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మార్బుల్స్ ,గ్రానైట్స్ టైల్స్ వర్కర్స్ సమస్యలను పరిష్కరిస్తా.

**లేపాక్షి ,సెప్టెంబర్ 3, (జనసూర్య శ్రీ):-** హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మార్బుల్ గ్రానైట్ టైల్స్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో మార్బుల్ గ్రానైట్ టైల్స్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుడ్డంపల్లి వేణు రెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు యూనియన్ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా గుడ్డంపల్లి వేణు రెడ్డి మాట్లాడుతూ, మార్బుల్స్ అండ్ గ్రానైట్ టైల్స్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం యూనియన్ సభ్యులు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆసిఫ్, రహమత్ పూర్ ఫరూక్,అసోసియేషన్ అధ్యక్షులు షామీర్, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, సాదిక్, ప్రధాన కార్యదర్శి గంగాధర్ ,కమిటీ సభ్యులు సమీవుల్లా, వెంకటేష్, ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ,ధర్మపురం షాకీర్, యన్ బాలాజీ, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వివాహ కార్యక్రమానికి హాజరైన బిజిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్పర్సన్ కాపు భారతి



**రాయదుర్గం సెప్టెంబర్ 3 (జనసూర్య శ్రీ)** రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సతీమణి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్ పర్సన్ కాపు భారతి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల పరిధిలోని మధ్యనేశ్వరస్వామి కళ్యాణ మండపంలో నేత్రపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాశీస్సులు తెలిపారు. నూతన దంపతులు పండంటి కాపురం పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఆనందంగా హాయిగా జీవించాలని ఆమె జీవించారు

## ప్రధానికి ధన్యవాదాలు తెలిపినబి అఖిల భారత సంచారజాతుల అభివృద్ధి మండలి



**లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్ 3: (జనసూర్య శ్రీ) :**సంచార జాతుల ఆర్థిక అభివృద్ధి కోసం,వారి సంక్షేమ%శీ% కోసం కేంద్రప్రభుత్వం సంచారజాతుల ఆర్దిక అభివృద్ధి బోర్డును,పాలక మండలిని ఏర్పాటు చేసినందుకు కేంద్ర సామజిక న్యాయ శాఖ మంత్రులకు , ప్రధాని నరేంద్ర మోడీ అఖిల భారత సంచార జాతుల అభివృద్ధి మండలి అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాయదుర్గం హరికృష్ణ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . బోర్డు కార్యచరణ ప్రారంభించి సీడ్ సంక్షేమ పథకాల ద్వార సంచార జాతులకు ఆర్థిక తోడ్పాటుకు సహకారం అందివ్వాలని యావత్ ఏపి సంచారజాతుల ప్రజలకు మేలు జరగాలని ఆకాంక్షించారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన ఇప్పటికీ ఈ సంచార జాతులను పట్టించుకున్న ప్రభుత్వాలు లేవని , మొట్ట మొదటి సారి నరేంద్ర మోడీ ప్రభుత్వం మా సంచార జాతులను గుర్తించి మా అభివృద్ధి కోసం సంక్షేమ బోర్డు ను , పాలక మండలిని ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉందన్నారు ప్రధాని మోడీచరిత్రలో సంచార జాతుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారు.కేంద్రం లోని ఓ బీ సీ వర్గీకరణ చేసి ఓ బీ సీ లోని సంచారజతులను కూడా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో జాయింట్ సెక్రటరీ, అన్నమయ్య జిల్లా ఏఐడీఎన్ టిడిసి నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## సేవాభావంతో మెలగాలి బికదిరి డిఎస్పి శ్రీలత



**తనకల్లు సెప్టెంబర్ 3 (జన సూర్య శ్రీ) :** ప్రజలు సేవా భావంతో ముందుకు సాగుతూ ప్రశాంతంగా జీవించాలని కదిరి డిఎస్పి శ్రీలత అన్నారు. మండల పరిధిలోని కనసాని వారి పల్లి వద్ద వెలిసిన ధనకొండ గంగమ్మ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా బందోబస్తు నిర్వహించిన పోలీసులకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఏం. జి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం డిఎస్పీ చేతుల మీదుగా పోలీస్ యూనిఫామ్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశ్రామికవేత్త ఎం.జి రెడ్డి మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. తాను పుట్టిన గ్రామంలో తన సొంత ఖర్చుతో గంగమ్మ తల్లి ఆలయాన్ని పుననిర్మించడం హర్షించదగిన విషయమని కొనియాడారు. కార్యక్రమంలో కదిరి రూరల్ సిఐ శంకర్ నాయక్, ఎస్ఐ రాంభూపాల్ యాదవ్, ఏఎస్ఐ నరసింహులు, వినోద్ కుమార్, సమరసింహారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, చంద్ర,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం సిఐగా వేణుగోపాల్ బాధ్యతల స్వీకరణ



**కొండాపురం సెప్టెంబర్ 3 ( జనసూర్య శ్రీ ) :** మండల కేంద్రమైన కొండాపురం పోలీస్ స్టేషన్ లో నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా వేణుగోపాల్ శనివారం బాధ్యతలు చేపట్టారు. అనంతపురం విఆర్ నుంచి ఆయన బదిలీపై కొండాపురం పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కొండాపురంలో పనిచేసిన సిఐ సుదర్శన్ ప్రసాద్ బద్వేల్ రూరల్ కు బదిలీ అయ్యారు.

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే...




**తనకల్లు /కదిరి సెప్టెంబర్ 3 (జన సూర్య శ్రీ) :** కదిరి న్యూ నేహా ఫంక్షన్ హాల్ నందు నల్లచెరువు మండలం పి కొత్తపల్లి కి చెందిన రిటైర్డ్ లైన్ మ్యాన్ గోపాల్ రెడ్డి మనవడి జన్మదిన వేడుకలలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలసీమియా బాధితుల కు రక్త దానం .



**లేపాక్షి, సెప్టెంబర్ 3, (జనసూర్య శ్రీ ):-** తల సేమియా బాధితుల కోసం టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు. హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ వైద్య శాల రక్త నిధి (బ్లడ్ బ్యాంక్)లో ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం వ్యవస్థాపకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ తలసీమియా బాధితుల కోసం రక్త దాన చైతన్య కార్యక్రమం నిర్వహించారు . తలసీమియా బాధితుల కు రక్తం అవసరమని తెలుపగా ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం సభ్యులు నాజిమ్ , ఫయాజ్, అబ్రార్ , షాహిద్ , బసవేశ్వర కాలనీ మిత్రబృందం రాము, మంజు,చంద్ర తలసీమియా బాధితుల కోసం రక్త దానం చేశారు . ఈ సందర్భంగా ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ, రక్త దానం చేద్దాం ప్రాణదాతలుగా మారుదాం, రక్త దానం చేద్దాం కుల మతాల అడ్డు గోడల్ని కూలుద్దాం, వసుదైక కుటుంబం నిర్మిద్దాం అనే నినాదం తో ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘం దాదాపు 20 సంవత్సరాలనుండి పని చేస్తోందని, ప్రపంచంలో 4.5కోట్ల మంది తలసీమియా వ్యాధితో బాధపడుతుండగా భారతదేశంలోమూడు కోట్ల యాభై లక్షల మంది తలసీమియా మహమ్మారి తో బాధ పడుతున్నారని ,ప్రతి 20రోజులకు రక్తం దాతల ద్వారా దొరకక పోతే మరణమే శరణ్యమని పేర్కొన్నారు 18సంవత్సరాలనుండి 55సంవత్సరాల ఆరోగ్యవంతులు రక్త నిధి కి వెళ్లి స్వచ్ఛ%శీ%దంగా రక్తదానం చేసి కోట్లాది తలసీమియా బాధితుల కు ప్రాణదానం చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయడం వ్యసనంగా మార్చుకోవాలన్నారు . కుల ,మతాలకు వర్గ, వర్ణాలకు అతీతంగా అనునిత్యం అత్యవసర సమయాల్లో ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం సభ్యులు దాదాపు 1200 మంది దాతలతో అత్యవసర సమయాల్లో సహకరిస్తున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం సభ్యులు మౌలానా అబుల్ కలాం ఆజాద్, సామాజిక సేవా సంఘం అధ్యక్షులు అమానుల్లా, మైనార్టీ నాయకులు జమీల్ తదితరులు పాల్గొని రక్తదాతల ను అభినందించారు. ప్రభుత్వ వైద్యశాల డ్యూటీ డాక్టర్ రక్త దాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

కదిరి సెప్టెంబర్ 3 జన సూర్య శ్రీ

## కారు ఆటో డీ ముగ్గురు మృతి





**కదిరి సెప్టెంబర్ 3 జన సూర్య శ్రీ :**కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం కారు ఆటో డీ కొని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వీరు రెడ్డిపల్లి కి చెందిన వారిగా అక్కడ ఉన్న వారు అనుకుంటున్నారు.మరి కొంతమంది గాయాలై చికిత్స కోసం కదిరి హాస్పిటల్ కు వెళ్లినట్లునట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ఆర్థిక సహాయం అందజేత .

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నబిపూల శ్రీనివాస రెడ్డి





**తనకల్లు / గాండ్లపెంట సెప్టెంబర్ 3 (జన సూర్య శ్రీ) :** కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాస రెడ్డి స్వగృహం నందు గాండ్ల పెంట మండలం నల్లగుట్ట తాండా కు చెందిన తరుణ్ కుమార్ నాయక్ అనారోగ్యంతో గత కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని వారి తండ్రి నును నాయక్ 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కదిరి పట్టణంలోని పవర్ ట్రాక్ షోరూమ్ ఓనర్ వసంత్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలో ప్రజా ప్రతినిధులు ,స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ .





**పుట్టపర్తి రూరల్, సెప్టెంబర్ 3,(జన సూర్య శ్రీ) :** పుట్టపర్తికి చెందిన శ్రీవాణి బ్లో సమ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యనుములపల్లి ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు విద్య సామాగ్రిని ఆదివారం అందజేశారు. సింగపూర్ కు చెందిన దాతలు సహకారంతో హాస్టల్లోని 126 మంది విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులను, జామెట్రీ పరికరాలు ,సత్యసాయి విభూది ,చిత్రపటం, చాక్లెట్లు బిస్కెట్లు ,అరటిపండ్లును, అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి వసతి గృహం ఆవరణంలో మొక్కలు నాటారు. ట్రస్ట్ చైర్మన్ శ్రీవాణి మాట్లాడుతూ విద్యార్థులు తోటి విద్యార్థులతో స్నేహభావంతో మెలిగి బాగా చదువులు రాణించాలని పర్యావరణాన్ని పరిరక్షించడానికి మొక్కలు విరివిగా నాటాలని ,పెద్దలపట్ల గౌరవంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేచూరి శ్రీవాణి ,శ్రీనివాస్ ,లలితా జవహర్లాల్, హనుమాన్ ,మల్లికార్జున, హాస్టల్ వార్డెన్ నాయక్, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## బుక్కరాయసముద్రంలో శైలు హల్చల్



**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 3 జన సూర్య శ్రీ :** బుక్కరాయ సముద్రం లో శైలజనాథ్ హల్ చల్ చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా శైలజానాథ్ ఆదివారం తన పాత మిత్రులు, కొందరు తెదేపా నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు త్వరలో మంచి నిర్ణయంతో మీ ముందుకు వస్తానని మిత్రులు సన్నిహితులతో పంచుకున్నారు. ఎలక్షన్లు దగ్గర పడుతుండడంతో ఈ ఆత్మీయ సమావేశం ప్రాముఖ్యత సంతరించుకుంది. ఇటీవల కాలంలో సింగనమల నియోజకవర్గం లో మండలాల వారీగా అక్కడక్కడ నాయకులను సన్నిహితులను మాజీ మంత్రి సాకే శైలజనాథ్ కలుస్తూ వస్తున్న విషయం విదిత మే. ఈ మధ్యకాలంలో శైలు తెదేపా తీర్థం పుచ్చుకుంటాడు అన్న ప్రచారం జోరుగా సాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తెదేపాలో కొందరు నాయకులు శైలజ నాత్ కు పూర్తిగా టచ్ లో ఉన్న విషయం ఇందుకు బలాన్ని చేకూరుస్తుంది ఇప్పటికే బలమైన నాయకులను బరిలోకి దించాలన్న తెదేపా ఆలోచనకు ఈ విషయం ఊతమిస్తుంది

## సోనియాగాంధీకి అస్వస్థత.. ఆసుపత్రిలో చేరిక

స్వల్ప జ్వరంతో సర్ గంగారాం ఆసుపత్రిలో చేరిక

పర్యవేక్షిస్తున్న వైద్య బృందం

**ఈ ఏడాది జనవరిలో ఒకసారి, మార్చిలో మరోసారి అదే ఆసుపత్రిలో చేరిన కాంగ్రెస్ నేత**

**ఆరోగ్యం నిలకడగానే ఉందన్న వైద్యులు**

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియగాంధీ ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరారు. స్వల్ప జ్వరంతో బాధపడుతున్న ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ ఏడాదిలో సోనియా ఇప్పటికే రెండుసార్లు ఇదే ఆసుపత్రిలో చేరారు. వైరల్ శ్వాసకోస ఇన్ఫెక్షన్‌తో ఈ ఏడాది జనవరి 12న ఆసుపత్రిలో చేరారు. ఐదు రోజుల తర్వాత 17న ఆసుప్రతి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆ తర్వాత మార్చి 2న జ్వరంతో అదే ఆసుపత్రిలో సోనియా చేరారు. ఆ తర్వాత కోలుకున్న ఆమె పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆగస్టు 31న ముంబైలో నిర్వహించిన ఇండియా కూటమి సమావేశంలో కుమారుడు రాహుల్ గాంధీతో కలిసి పాల్గొన్నారు. అంతలోనే ఆమె మళ్లీ ఆసుపత్రిలో చేరడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.

## రష్యా డ్రోన్ దాడులను తిప్పికొట్టిన ఉక్రెయిన్

**క్యీవ్:** దక్షిణ ఉక్రెయిన్ ప్రాంతమైన ఒడెస్సాపై రష్యా శనివారం మొత్తం 25 డ్రోన్లతో దాడి చేసింది. ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థ వాటిలో 22 డ్రోన్లను సమర్థవంతంగా కూల్చేసినట్లు తెలిపింది ఉక్రెయి రక్షణ శాఖ. ఈ దాడుల్లో ఒడెస్సాలో దానుబే నది వద్దనున్న రెనీ పోర్టులో కొద్దిపాటి విధ్వంసం చోటు చేసుకుంది. యుద్ధ ప్రారంభ రోజులతో పోలిస్తే ఉక్రెయిన్ రష్యా దాడులను సమర్థవంతంగానే తిప్పి కొడుతోంది. ఒక పక్క రష్యా దాడులను అడ్డుకుంటూనే మరోపక్క వారిపై ఎదురుదాడి చేస్తోంది. ఇప్పటికే రష్యా చెరలో నుండి అనేక ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకున్న ఉక్రెయిన్ తాజాగా పోర్టు ప్రాంతంలో రష్యా ప్రయోగించిన ఇరాన్ షాహెద్ డ్రోన్లను చిత్తు చేసింది. మొత్తం 25 డ్రోన్లలో 22 డ్రోన్లను నేలకూల్చినట్లు తెలిపింది ఉక్రెయిన్ రక్షణ శాఖ. ఈ దాడుల్లో ఇద్దరు గాయపడగా అక్కడక్కడా ఇఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దెబ్బ తిన్నట్లు వెల్లడించింది ఉక్రెయిన్ సైన్యం. పోర్టు ప్రాంతమైన ఒడెస్సా పోర్టు నుంచి ఉక్రెయిన్ ధాన్యం ఎగుమతి చేసేది. నౌకాశ్రయంలో జరిగిన నష్టం ఎంతనేది ఇప్పుడే చెప్పలేమంది సైన్యం. ఈ పోర్టు ధ్వంసం చేసి ధాన్యం రవాణాను దెబ్బతీయాలన్నది రష్యా ఉద్దేశ్యమై ఉంటుందని తెలిపింది.

## భారత్ అంటే రాష్ట్రాల సమైఖ్యత

**ఢిల్లీ:** కేంద్రంలోని బీజేపీ సర్కార్ జమిలీ ఎన్నికలపై కసరత్తు ప్రారంభించిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో జమిలీ ఎన్నికలపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇక, వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై తాజాగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ క్రమంలో 'వన్ నేషన్-వన్ ఎలక్షన్ అంటే దేశ ఐక్యత, అన్ని రాష్ట్రాలపై దాడి చేసే ఆలోచనే అని అన్నారు. భారత్ అంటే రాష్ట్రాల సమైఖ్యత అని స్పష్టం చేశారు. ఇక, జమిలీ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ కూడా స్పందించింది. కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీపై కాంగ్రెస్ పార్టీ మరోసారి అనుమానాలు వ్యక్తం చేసింది. అంతేకాకుండా జమిలీ ఎన్నికల ఆలోచన భారత ఐక్యత, రాష్ట్రాలపై దాడి చేయడమేనని మండిపడింది. అయితే, ముఖ్యంగా కమిటీ ఏర్పాటు చేసిన సమయం, విధివిధానాలను నిర్దేశించిన తీరును చూస్తుంటే సిఫార్సులు కూడా ఇప్పటికే నిర్ణయించినట్లు అని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. కమిటీ కూర్పుపైనా అనుమానాలు ఉన్నాయని.. అందుకే అందులో ఉండేందుకు తమ నేత నిరాకరించారని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. మరోవైపు.. జమిలీ ఎన్నికలపై కాంగ్రెస్ నేత జయరాం రమేశ్ స్పందించారు. 'జమిలి ఎన్నికలపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయడం నామమాత్రపు ప్రక్రియే. దీన్ని ఏర్పాటు చేసిన సమయంపైనా అనుమానాలున్నాయి. దాని నియమ నిబంధనలను చూస్తే కమిటీ సిఫార్సులను ఇప్పటికే నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకే కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌధరి ఆ కమిటీలో ఉండేందుకు నిరాకరించడం సరైనదే' అని పేర్కొన్నారు.

## కొందమాల్‌లో మావోలు తిష్ట..

## జవాన్లు కూంబింగ్ చేస్తుండగా

**బరంపురం :** కొందమాల్‌పై ఎప్పుడో పట్టు కోల్పోయిన మావోయిస్టులు మళ్లీ అదే స్థలానికి చేరుకుంటున్నట్లు తెలుస్తోంది. వీరు చాప కింద నీరులా కొత్త దళాలను ఏర్పాటు చేస్తున్నారా? కొందమాల్%--%కొలాహండి%--%గంజాం జిల్లాల సరిహద్దులను కారిడార్‌గా చేసుకొని కొందమాల్‌లో తిష్ట వేశారా? అన్న అనుమానాలు ప్రతి ఒక్కరిలో వ్యక్తమవుతున్నాయి. కొన్ని రోజుల కిందట కొందమాల్ జిల్లా పిరింగియా పోలీసు స్టేషన్ పరిధిలో గల కొమనకుల పంచాయతీ, కొంబలోడు గ్రామం దగ్గర పోడుకొట్ట ఘాటీ ప్రాంతంలో మావోల డంప్ బయట పడడంతో ఈ అనుమానాలు మరింత బలపడుతున్నాయి. కేకేబీఎన్ దళం మావోయిస్టుల డంపు బయటపడటంతో చత్తీస్‌గఢ్ నాయకులు కొన్ని అనుబంధ సంస్థలతో కలిసి కొందమాల్%--%కలాహండి జిల్లాలను కలుపుకుని కొత్త దళం ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. పిరింగియా పోలీసు స్టేషన్ పరిధిలో గల కొమనకుల పంచాయతీ, కొంబలోడు గ్రామం దగ్గర పోడుకొట్ట ఘాటీ దట్టమైన అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం

# అభివృద్ధికి ఆమడ దూరంలో రంగాపూర్ గ్రామం

పెద్దపల్లి జిల్లా రంగపూర్ గ్రామంలో 33వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బొంకురు దుర్గయ్య హాజరై గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ బీఎస్పి ప్రభుత్వంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామన్నరు అనంతరం రంగపూర్ గ్రామంలో బీఎస్పీ జెండా ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలోని గ్రామాలు ఏం మాత్రం అభివృద్ధికి నోచుకోలేదని, అభివృద్ధికి ఆమడ దూరంలో రంగాపూర్ గ్రామం ఉందని, రంగాపూర్ గ్రామ%శీ%లో కనీస మౌలిక సదుపాయాలు డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు చిన్న వర్షానికే నీటిమయమై ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే మరియు స్థానిక పాలకవర్గం నాయకుల నిర్లక్ష్యం వల్లనే ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, వెంటనే స్థానిక నాయకులు స్పందించి ప్రజల సమస్యలను తీర్చాలని, సమస్యలు పరిష్కరించని యెడల ఓటు అడిగే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా జోనల్ కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా మహిళా కన్వీనర్ పూరేల్ల స్వప్న గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు,అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, కోశాధికారి ఎండి రియాజ్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదల అరుణ, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామిల్ల శారద, పెద్దపెల్లి మండల కార్యదర్శి కాంపల్లి సాగర్, జూలపల్లి మండల అధ్యక్షులు సి పెల్లి కొమురయ్య ఓదెల మండల అధ్యక్షులు పల్లె ప్రశాంత్ సుల్తానాబాద్ మండల కోశాధికారి అల్లెపు చంద్రశేఖర్, బివిఫ్ టీం, స్థానిక గ్రామస్తులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు




## విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టిన జూనియర్ లైన్‌మెన్



**హుజూరాబాద్:** ఓ జూనియర్ లైన్‌మెన్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి.. గ్రామానికి కరెంట్‌ను పునరుద్ధరించాడు. చెరువులో మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం వరకు ఈదుకుంటూ వెళ్లి.. డిస్క్ మార్చి గ్రామానికి విద్యుత్‌ను అందించారు. జూనియర్ లైన్‌మెన్‌పై విద్యుత్ అధికారులు, గ్రామస్తులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హుజురాబాద్ డివిజన్‌లోని రాజపల్లి 33/11కేవీ సబ్ స్టేషన్ నుంచి చెల్పూరుకు 11 కేవీ ఎక్స్ ప్రెస్ ఫీడర్ లైన్ స్థానికంగా ఉన్న చెరువులో నుంచి వెళుతుంది. ఆదివారం ఉదయం చెరువులో ఉన్న ఒక స్తంభంపై 11కేవీ లైన్ బ్రేక్ డౌన్ అయి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చెల్పూరు జేఎల్ఎం వెంకటేశ్వర్లు, ఏఎల్ఎం పరుశురాం, లైన్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య చెరువులోకి ఈత కొట్టుకుంటూ వెళ్లి లైన్‌కు మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. చెరువులో ఉన్న విద్యుత్ స్తంభం వద్దకు ఈత కొడుతూ వెళ్లి సరఫరాను పునరుద్ధరించిన సిబ్బందిని ఎస్ఈ గంగాధర్, అధికారులు అభినందించారు. బ్రేక్ డౌన్‌ను సరి చేసేందుకు విద్యుత్ సిబ్బంది చెరువులోకి వెళ్లి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి తిరిగి బయటకు వచ్చే వరకు తీసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది...

## జింబాబ్వే క్రికెట్ దిగ్గజం హీత్ స్ట్రీక్ కన్నుమూత



**జింబాబ్వే :** జింబాబ్వే క్రికెట్ దిగ్గజం హీత్ స్ట్రీక్ (49) కన్నుమూశాడు. క్యాన్సర్‌తో పోరాడుతూ ఆదివారం వేకువజామున తుది శ్వాస విడిచినట్లు అతడి కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఫ్లవర్ సోదరులతోపాటు జింబాబ్వే క్రికెట్‌ను ఉన్నతస్థాయికి చేర్చడంలో హీత్ స్ట్రీక్ కీలక పాత్ర పోషించాడు. ఆల్‌రౌండర్‌గా జింబాబ్వే జట్టుకు వన్నె తెచ్చాడు. జింబాబ్వే తరఫున 1993 నుంచి 2005 వరకు 65 టెస్టులు, 189 వన్డేలు ఆడాడు. కెప్టెన్‌గానూ వ్యవహరించిన స్ట్రీక్ రెండు ఫార్మాట్లలో కలిపి 4,933 పరుగులు, 455 వికెట్లు పడగొట్టాడు. ఇప్పటికీ జింబాబ్వే తరఫున టెస్టుల్లో 1000 పరుగులు, 100 వికెట్లు.. టెస్టుల్లో 2వేల పరుగులుం, 200ం వికెట్లు తీసిన ఆటగాడిగా రికార్డు అతడి సొంతం. ఆటగాడిగానే కాకుండా 2016 నుంచి 2018 వరకు జింబాబ్వేతోపాటు దేశవాళీ లీగ్‌లలోని జట్లకు కోచ్‌గా వ్యవహరించాడు. బంగ్లాదేశ్ క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గానూ బాధ్యతలు నిర్వర్తించాడు. కాగా, నెల క్రితం హీత్ స్ట్రీక్ మరణించి నట్లు వార్తలు వచ్చాయి. అయితే వాటిని హీత్ స్ట్రీక్ ఖండించారు..


## ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలపై స్పందించిన కాంగ్రెస్



చెన్నై : సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చుతూ డీఎంకే నేత, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. ఉదయనిధి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో కాంగ్రెస్ అప్రమత్తమైంది. విపక్ష కూటమి ఇండియాలో డీఎంకే భాగస్వామ్య పక్షంగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీ నష్టనివారణ చర్యలు చేపట్టింది. ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలతో తమ పార్టీకి సంబంధం లేదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. అన్ని మతాలు ఒకటే అన్న అంబేద్కర్ వ్యాఖ్యలను మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలె ఉటంకిస్తూ తమ పార్టీ ఏ ఒక్క మతస్తుల మనోభావాలనూ కించపరచదని పేర్కొన్నారు. అన్ని మతాలు సమానమే అనేది తమ వైఖరని స్పష్టం చేశారు. ఎవరో చేసిన ప్రకటన తమకు ఆపాదించబోరని, తమ పార్టీ వైఖరిని తేటతెల్లం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కాగా సనాతన ధర్మాన్ని మలేరియా, డెంగ్యూ, కరోనాతో పోల్చిన ఉదయనిధి మారన్ సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తే సరిపోదని దాన్ని నిర్మూలించాలని వ్యాఖ్యానించారు. ఆరోపించారు. ఇక ఉదయనిధి స్టాలిన్ ప్రసంగ వీడియోను హిందీ సబ్‌టైటిల్స్‌తో బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రాహుల్ గాంధీ ప్రేమ దుకాణం గురించి మాట్లాడుతుంటే కాంగ్రెస్ భాగస్వామ్య పక్షం డీఎంకే సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని కోరుతోందని, డీఎంకే నరమేధం పిలుపుపై కాంగ్రెస్ మౌనం దాల్చిందని మండిపడ్డారు. విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే వందల ఏండ్ల నాటి భారత్ సంస్కృతిని మంటగలుపుతారని ఆందోళన వ్యక్తం చేశారు.

## సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై

# బిఆర్ఎస్‌లోకి వలసల పర్వం



**పెద్దపల్లి జిల్లా:సెప్టెంబర్ 03** బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతున్నది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా ఆదివారం మంథనిలోని రాజగృహాలో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ సంఘానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా పుట్ట మధు మాట్లాడుతూ..రాష్ట్రంలో గతంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి ఈ తొమ్మిది సంవత్సరాల్లో జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సీఎం కేసీఆర్ జోడెద్దుల్లా పరిగెత్తిస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ వంటి పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే అంధకారమేనని స్పష్టం చేశారు. సాగుకు మూడు గంటలు చాలన్న ఆ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# చేతిలో కంకి కొడవలి, సుత్తి కొడవలి



**హైదరాబాద్:** రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయాలు వాడివేడిగా నడుస్తున్నాయి. ముఖ్యంగా పొత్తుపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హ్యాండ్ ఇవ్వడంతో కామ్రేడ్లు అప్పటి నుంచి అసంతృప్తిలో ఉన్నారు. దీంతో ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా కాంగ్రెస్‌తో జత కట్టాలని అనుకుంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్‌ను మరోసారి గద్దె ఎక్కకుండా కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకోవాలనే అడుగులు వేసింది. ఇందులో భాగంగానే ఇటీవల సీపీఐ, సీపీఎంల రాష్ట్ర నాయకులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్ రావు థాక్రే ఫోన్ చేసి మాట్లాడారు. వారితో థాక్రే రహస్య చర్చలు జరిపారనే టాక్ సైతం ఉంది. అయితే.. ఇప్పటివరకు పొత్తులపై మాత్రం అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు. ఎవరికివారుగా మౌనమే ప్రదర్శిస్తున్నారు. సీపీఐకి రెండు, సీపీఎంకు రెండు సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ఆలోచన చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు.. కమ్యూనిస్టులు ఇండియా కూటమిలో ఉన్నారు. దీంతో పొత్తు పెట్టుకునే అవకాశాలు లేకపోలేదు. కానీ.. పొత్తులపై టీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాత్రం బహిరంగంగా ఎలాంటి చర్చలు జరపలేదు. పొత్తులపై కనీసం క్లారిటీ కూడా ఇవ్వలేదు. ఎందుకంటే కమ్యూనిస్టులు అడుగుతున్న అసెంబ్లీ సీట్లలో ఆల్రెడీ కాంగ్రెస్ నేతలు ఫిక్స్ అయి ఉన్నట్లు తెలుస్తోంది. పాలేరు, కొత్తగూడెం, భద్రాచలం, వైరా, మధిర, హుస్నాబాద్, బెల్లంపల్లి, మిర్యాలగూడ, నకిరేకల్, మునుగోడు, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ సీట్లను వామపక్షాలు అడుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కానీ.. ఈ సెగ్మెంట్లలో కాంగ్రెస్‌కు బలమైన అభ్యర్థులు ఉన్నారని, ఆ స్థానాలను కమ్యూనిస్టులకు ఇస్తే ఎలా అని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీకి నష్టం జరిగేలా ఉందని అనుకుంటున్నట్లు సమాచారం. అందుకే టీ కాంగ్రెస్ నేతలు పొత్తులపై క్లారిటీ ఇవ్వలేకపోతున్నారని తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా చేరికలపై దృష్టి పెట్టింది. తుమ్మల నాగేశ్వరరావు, వైఎస్ఆర్టీపీ అధినేత షర్మిలపై అధిష్ఠానం దృష్టి పెట్టింది. గత ఎన్నికల్లో పాలేరు నుంచి తుమ్మల పోటీ చేశారు. షర్మిల ఒకవేళ కాంగ్రెస్‌లో విలీనం చేస్తే పాలేరు టికెట్ ఆశించే అవకాశం లేకపోలేదు. మరోవైపు ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పాలేరు టికెట్ కోసం చూస్తున్నారు. కాంగ్రెస్‌లో కమ్యూనిస్టులు అడుతున్న ప్రతీ సెగ్మెంట్‌లో బలమైన నేతలు ఉన్నారు. కమ్యూనిస్టులా, చేరికలా అనే డైలామాలో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఉన్నారు. మరోవైపు ఎవరి బలం ఎంత అని నేతలు బేరీజు వేస్తున్నారు. కాగా, కమ్యూనిస్టులు మాత్రం ఎవరితో పొత్తులు కుదరకపోతే బలమైన స్థానాల్లో ఉమ్మడిగా పోటీచేయాలని ఇదివరకే నిర్ణయించుకున్నారు...

# మద్యం ప్రియులకు షాక్.. వరుసగా ఐదు రోజులు వైన్ షాపులు బంద్



**న్యూఢిల్లీ:** ఢిల్లీలో మద్యం ప్రియులకు బ్యాడ్ న్యూస్. దేశ రాజధానిలో వరుసగా ఐదు రోజులపాటు వైన్ షాపులు మూతపడనున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి జీ20 సమావేశాల సందర్భంగా ప్రభుత్వ సెలవులు ప్రకటించింది. దీంతో ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు వైన్ షాపులు బందవనున్నాయి. హస్తినలో సెప్టెంబర్ 9, 10 తేదీల్లో జీ20 శిఖరాగ్ర సమావేశాలు జరుగనున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ నెల 8 నుంచి 10 వరకు పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. ఆ మూడు రోజులు మార్కెట్లు, దుకాణాలు, పాఠశాలలు, బ్యాంకులతోపాటు మద్యం దుకాణాలు కూడా మూతపడనున్నాయి. ఇక శ్రీకృష్ణ జన్మాష్టమి నేపథ్యంలో సీఎం కేజ్రీవాల్ ప్రభుత్వం ఈ నెల 6, 7 తేదీల్లో మద్యం దుకాణాలు బంద్ చేయాలని ఆదేశించింది. దీంతో వరుసగా ఐదు రోజులపాటు వైన్ షాపులు క్లోజ్ కానున్నాయి. ఈ నేపథ్యంలో వరుస సెలవుల కారణంగా మద్యం దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారు. గత వారం రోజులుగా రాజధానిలో మద్యం అమ్మకాలు ఒక్కసారిగా పెరిగిపోవడం విశేషం.

## భర్తను హింసించి చంపిన భార్య



**మెదక్ :** తాగొచ్చి వేధిస్తున్నాడని ఓ భార్య తన భర్తను అత్యంత దారుణంగా కడతేర్చింది. తాళ్లతో బంధించి చిత్రహింసలకు గురి చేసి హత్య చేసింది. స్థానికంగా కలకలం రేపిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఘణపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. భర్త వెంకటేష్ నిత్యం తాగొచ్చి హింసిస్తున్నాడని భార్య విజయ ఈ హత్యకు పాల్పడింది. నిత్యం తాగిరావడం, ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేకపోవడంతో భర్త వెంకటేష్‌ను భార్య విజయ తాళ్లతో బంధించింది. కళ్లలో కారం చల్లింది. అంతటితో ఆగకుండా అతడి ఒంటిపై వేడినీళ్లు పోసింది. బాధను తాళలేకపోతున్న అతడిని చూసి పైశాచికి ఆనందం పొందిందని స్థానికులు చెబుతున్నారు. కాగా స్థానికులు ఇచ్చిన సమాచారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన వెంకటేష్‌ను ఆస్పత్రికి తరలించారు. అయినప్పటికీ ఫలితం దక్కలేదు. తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం వెంకటేష్ మృతి చెందాడు. ఈ విషయాన్ని వైద్యులు నిర్ధారించారు. ఈ హత్యకు పాల్పడ్డ భార్య విజయపై పోలీసు కేసు నమోదైంది. సమగ్ర దర్యాప్తు చేపట్టనున్నట్టుపోలీసులు తెలిపారు...

## హైదరాబాద్ ప్రజలు బయటకు రావొద్దు:తలసానిలి



**హైదరాబాద్:సెప్టెంబర్ 03** హైదరాబాద్ ప్రజలు బయటకు రావొద్దని కోరారు తెలంగాణ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. మంత్రి తలసాని మాట్లాడుతూ.. ఆదివారం తెల్లవారు జాము నుండి ఏకధాటిగా వర్షం కురుస్తున్నందున ఎక్కడ ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలు అత్యవసర సేవల కోసం %+ఎవీజ% కంట్రోల్ రూమ్ కు పిర్యాదు చేయండని కోరారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. కాగా.. ఇవాల్టి నుంచి తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం, సోమవారం, మంగళవారం ఇలా మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ స్పష్టం చేసింది...

## పాలమూరు డ్రైరన్ సక్సెస్.. సంబురాలు చేసుకున్న ఇంజినీర్లు



**మహబూబ్‌నగర్ :** తెలంగాణ సాగునీటి రంగంలో మరోఘట్టం ఆవిష్కృతమైంది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ పంప్ హౌస్ వద్ద చేపట్టిన మొదటి పంపు డ్రైరన్ విజయవంతమైంది. తొమ్మిది మోటర్లలో మొదటి మోటర్ డ్రైరన్‌ను ఇంజినీర్లు సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇరిగేషన్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, ఈఎన్‌సీ మురళీధర్ రావు దగ్గరుండి పర్యవేక్షించారు.

డ్రైరన్‌ను పర్యవేక్షిస్తున్న రజత్ కుమార్

కాగా, త్వరలోనే వెట్‌రన్ చేసేందుకు యంత్రాంగా సిద్ధమవుతున్నది. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా నీటిని విడుదల చేసేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సలహాదారు పెంటారెడ్డి, సీఈ హమీద్ ఖాన్, మేఘా కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. పీఆర్ఎల్ఐసీ పథకంలో భాగంగా శ్రీశైలం రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి మొత్తంగా ఆరు దశల్లో నీటిని ఎత్తి పోయాల్సి ఉంది. అందుకు సంబంధించి ప్రభుత్వం పనులను మొత్తంగా 21 ప్యాకేజీలు గా విభజించగా.. అందులో నార్లాపూర్ నుంచి ఉద్దండాపూర్ వరకు 18 ప్యాకేజీల పనులను చేపట్టింది. అందులో 4 పంప్‌హౌజ్‌లను నిర్మించాల్సి ఉంది. ఇప్పటికే నార్లాపూర్, ఏదుల, వట్టెంల పంప్‌హౌజ్‌లు తుదిదశకు చేరుకొన్నాయి. ఉద్దండాపూర్ పంప్‌హౌజ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నార్లాపూర్ పంప్‌హౌజ్‌లో 145 మెగావాట్ల సామర్థ్యమున్న 9 పంపులను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఏదుల, వట్టెంల పంప్‌హౌజ్‌లలో 9ం1 చొప్పున పంపులను, ఉద్దండాపూర్‌లో 4ం1 పంపులను అమర్చాల్సి ఉంది. ఇప్పటికే నార్లాపూర్ పంప్‌హౌజ్‌లో 2, ఏదులలో 3, వట్టెంలో 3 పంపుల అమరిక పూర్తిగా సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో నార్లాపుర్ పంప్‌హౌజ్‌లో అమర్చిన మొదటి పంప్ డ్రైరన్‌ను నేడు నిర్వహించారు. పాలమూరు ప్రాజెక్టు మొదటి పంప్ డ్రైరన్‌కు సక్సెస్ కావడంతో ఇక్కడి రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. త్వరలోనే తమ బీడు భూముల్లో కృష్ణమ్మ పరుగులు తీస్తుందని, ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయని ఆనందపడుతున్నారు.



# అసలు సిసలైన గ్యాంగ్‌స్టర్ ఇతడే అంట

ఇండియన్ సినిమా హిస్టరీలోనే ది మోస్ట్ వైలెంట్ సినిమాగా తెరకెక్కుతున్న మూవీ 'యానిమల్'. ఒక్క పోస్టర్ తోనే సినిమాపై తిరుగులేని హైప్ వచ్చిందంటే ఆశా మాశీ కాదు. ఆ మధ్య కబీర్ సింగ్ రిలీజయ్యాక సందీప్ రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో అందరూ కబీర్ సింగ్ ను వైలెంట్ ఫిలిం అంటున్నారు. అసలైన వైలెంట్ సినిమా అంటే ఏంటో నా తర్వాతి సినిమాలో చూపిస్తా అని బోల్డ్ స్టేట్ మెంట్ ఇచ్చాడు. చెప్పినట్టుగానే అసలైన వైలెంట్ ఫిలిమ్ చూపించబోతున్నట్లు పోస్టర్ తోనే స్పష్టం చేశాడు సందీప్ రెడ్డి వంగా. అర్జున్ రెడ్డితో టాలీవుడ్ లో ట్రెండ్ సెట్ చేసిన సందీప్ రెడ్డి.. ఆ తర్వాత అదే సినిమాను హిందీలో రీమేక్ చేసి అక్కడ కూడా ట్రెండ్ సెట్ చేశాడు. ఇక ఇప్పుడు రణ్‌బీర్ కపూర్ తో యానిమాల్ అనే వైలెంట్ యాక్షన్ సినిమా చేస్తున్నాడు. ఆగస్టు 11న రిలీజ్ కావల్సిన ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ఇంకా చాలానే పెండింగ్ ఉండటంతో వాయిదా పడింది. తాజాగా ఈ సినిమా నుంచి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. యానిమల్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా పూర్తవుతున్నట్లు సమాచారం. ఇక రణ్‌బీర్ కపూర్ రాక్ స్టార్ మూవీ తరువాత అంతలా ఇంపాక్ట్ చేసేది ఈ సినిమాలోనేని.. రణ్‌బీర్‌లో అసలు సిసలైన గ్యాంగ్‌స్టర్‌ను చూస్తారని బీ టౌన్ టాక్. కాగా మరో వారంలోపు దీనిపై అధికారికంగా ప్రకటన వచ్చే చాన్స్ ఉంది. రివేంజ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రణ్‌బీర్‌కు జోడీగా రష్మిక నటిస్తుంది. ఇటీవలే తన షూటింగ్ కంప్లీట్ అయినట్లు ఈ బ్యూటీ సెట్స్‌లో దిగిన ఫోటోను అభిమానులుతో పంచుకుంది. టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్, సినీ1 స్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.



## వారసత్వాన్ని నిలబెట్టాలనే ప్రయత్నంలో ఉన్నా

"నా తొలి చిత్రం 'జవానీ జానేమన్'. సైఫ్ అలీఖాన్, టబు.. లాంటి సీనియర్స్‌తో కలిసి నటించే అవకాశం వచ్చింది. 2020 జనవరిలో ఈ చిత్రం విడుదలైంది. తొలి చిత్రంతోనే స్టార్ అన్నారు. అద్భుతమైన పర్ఫార్మెన్స్ అన్నారు. ట్వంటీస్ సినిమాలో నటించటం, విజయం సాధించటంతో గొప్ప అనుకున్నా. పైగా 'మీరు నటి కదా!' అంటుంటే కొత్త ఫీలింగ్ ఉండేది. ఆ తర్వాత కరోనాకాలం వచ్చింది. సెకండ్ వేవ్ తర్వాత ఒక రోజు హోటల్‌లో డిన్నర్ చేస్తున్నా. కొందరు అమ్మాయిలు ఏమి చేస్తారు? అని అడిగారు. అప్పుడు భూమి మీదకు దిగాను. అదో గుణపాఠంగా భావిస్తా. ఏదైనా మనం గొప్ప అనుకుంటాం. కానీ అవతలి వాళ్లు అనాలని లేదు కదా! ఇంకాస్త ఎదగాలి అనిపించిందప్పుడే.

**ఎవరి మీదా ఆధారపడకూడదు..**

కరోనా సమయంలో డబ్బుల విలువ ఏంటో తెలిసింది. కళ్లముందే వలసలు చూశాం. సోషల్ మీడియాలో చదవటం, వీడియోలు చూడటం చేసేదాన్ని. కరోనా తర్వాత కారు కొన్నా. నేను ప్లాన్‌గా ఉంటా. ఇండస్ట్రీని ఊహించలేం, ఒక స్ట్రక్చర్ ఉండదు. నేనేమో సిస్టమ్ ఫాలో అవుతా. తీవ్రమైన గందరగోళం ఉంటుంది. ఇక్కడ ఉండగలమా అనిపిస్తుంది. ఒకసారి ఇండస్ట్రీలో నిలబడాలని అనుకున్నప్పుడు ఏమీ పట్టించుకోలేదు. ఎవరి సలహాలు అడగలేదు. సొంతంగా ఎదగాలనే నిర్ణయానికి వచ్చా. కష్టపడటం అలవాటు చేసుకున్నా. యాడ్స్‌లో వర్క్ చేయటంతో పాటు ఇంకా ఫ్రీలాన్స్ వర్క్ కూడా చేయాలనుకుంటా. ఇక్కడ పని వల్లనే గుర్తింపు దొరుకుతుంది. మా అమ్మమ్మ ప్రొతిమా క్లాసికల్ డ్యాన్సర్, అమ్మ నటి.. వీరిద్దరూ ఇండిపెండెంట్‌గా ఎదిగారు. వీరి దారే నాది. స్ట్రాంగ్ ఉమన్‌గా ఎదగాలంటుంది మా అమ్మ. జోక్ ఏంటంటే.. ఈ దునియాలో మహిళలు బలమైన స్వరాన్ని, అభిప్రాయాలను వినిపించినా అవి మగాళ్ల ముందు తేలిపోతుంటాయి. అయినప్పటికీ స్ట్రాంగ్‌గా అంటే ఎవరి మీదా ఆధారపడకుండా ఆర్థిక స్వేచ్ఛ కలిగి ఉండటమే.



# హర్రర్, కామెడీతో ఆసక్తి రేకెత్తిస్తున్న 'చంద్రముఖి' 2 ట్రైలర్

సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన 'చంద్రముఖి' సినిమా ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పట్లోనే ఈ సినిమా సునాయసంగా పాతిక కోట్లు కలెక్ట్ చేసి రికార్డ్ సృష్టించింది. ఈ సినిమాకు దర్శకత్వం వహించిన పి. వాస్ తన మేకింగ్, విజన్‌తో హార్రర్ సినిమాలకు ఓ కొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేశాడు. సుమారు పద్దెనిమిదేళ్ల తర్వాత ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కుతుంది. లారెన్స్‌ను హీరోగా పెట్టి పి.వాసు ఈ సినిమా సీక్వెల్‌ను రూపొందించాడు. కంగనా రనౌత్ కథానాయికగా నటిస్తుంది. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంటుంది. ఈ సినిమాకు సంబంధించి లారెన్స్ ఫస్ట్ లుక్, కంగనా రనౌత్ పోస్టర్‌లు మేకర్స్ ఇటివలే విడుదల చేయగా.. ఆ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. "చంద్రముఖి సినిమా చివర్లో భవనం నుంచి బయటికి వెళ్లే పాముతోనే చంద్రముఖి-2 ట్రైలర్ మొదలుకాగా.. రాజాధిరాజా.. రాజా గంభీర.. రాజా మార్తాండ.. వెట్టయ్య రాజా వస్తున్నాడు అంటూ ట్రైలర్‌లో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అలరిస్తుంది. ఇక ఈ ట్రైలర్‌లో వడివేలు, లక్ష్మీ మీనన్, మహిమ నంబియర్, రాధికా, రావు రమేష్‌లు కనిపించారు. ఇక ఈ సినిమాను పాన్ ఇండియా లెవల్లో వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారు. ఎమ్.ఎమ్ కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాను లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్నాడు. వడివేలు, లక్ష్మీమీనన్, మహిమా నంబియార్, రాధికా శరత్‌కుమార్, విఘ్నేష్ తదితరులు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

# ఉత్కంఠగా జయం రవి ఇరైవన్ మూవీ ట్రైలర్




పొన్నియిన్ సెల్వన్ పార్ట్ 1, 2 చిత్రాలతో ఇటీవల మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు తమిళ నటుడు జయం రవి ఆయన తాజాగా నటిస్తున్న చిత్రం ఇరైవన్ నయనతార కథానాయికగా నటిస్తుంది. ఎంద్రెంద్రుం పున్నాగై మనితన్ వామనన్ చిత్రాల ఫేమ్ ఐ. అహ్మద్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్‌లు ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. బ్రహ్మ అనే మోస్ట్ వాంటెడ్ సైకో కిల్లర్ జైలు నుంచి తప్పించుకోగా.. అతడిని పట్టుకునే పవర్ ఫుల్ పోలిస్ పాత్రలో జయం రవి కనిపించనున్నాడు. ఇక అత్యంత డార్క్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. పాషన్ స్టూడియోస్ బ్యానర్‌పై సుధన్ సుందరం జయరామ్ జి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. సెప్టెంబర్ 28న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఈ సినిమాకు యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తుండగా.. రాహుల్ బోస్, ఆశిష్ విద్యార్థి, నరేన్ తదితరలు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

Printer,Publisher and owned by: OGETI BHASKARA, printed at M/S Bhaskara publications,Bhairava nagar,anantapuramu, Andhra Pradesh,Published from Dno 5/134, 7th cross, Bhairava nagar,anantapuramu,515001. State editor:ogeti BhaskaraCell :9440520683Email.bhaskar.ogeti@gmail.com R.N.I.no-APTEL16159

Printer,Publisher and owned by: OGETI BHASKARA, printed at M/S Bhaskara publications,Bhairava nagar,anantapuramu, Andhra Pradesh,Published from Dno 5/134, 7th cross, Bhairava nagar,anantapuramu,515001. State editor:ogeti BhaskaraCell :9440520683Email.bhaskar.ogeti@gmail.com R.N.I.no-APTEL16159